# Telugu Jyothi   తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net    http://www.TeluguJyothi.com    May – June 2011





## Telugu Fine Arts Society

**Cordially Invites You to**

# The Annual Family Picnic

Games, Entertainment, & Vana Bhojanam
Sunday August 7, 2011 - 11 AM onwards
Johnson Park, Grove 5, River Road, Piscataway, NJ
**Admission Free**

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**

609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**

609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

16 St. James Street, Monroe Twp, NJ 08831

# తెలుగు జ్యోతి

సంపుటి: 28 సంచిక: 3

మే – జూన్ 2011



**Board of Trustees**
**April 2010 – March 2012**

**President**
***Anand Paluri***
16 St. James Street
Monroe Twp, NJ 08831
(732) 656-1913
president@tfas.net

**Vice-President**
***Girija Kolluri***
4 Stonemeadow Ct
Plainsboro, NJ 08536
(609) 799-6303
vicepresident@tfas.net

**Secretary**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Usha Akella***
(908) 203-1060
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs**
***Jayanarayana Kureti***
(919) 667-8040
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Members of the Editorial Committee:** Jayanarayana Kureti


## మామాట

ఇండియా కి ఫోన్ చేస్తే "నువ్వు లింకుడిన్నులో ఉన్నావా?"- అనే ఎంక్వయిరీ. పదేళ్ళ నుంచీ పక్క ఇంట్లో వుంటున్నా ఒక్కసారి కూడా హాల్లో చెప్పని వాడు "నేను నీ పొరుగువాణ్ణి లింకవు"తానంటాడు.. ఇమైల్, సెల్ ఫోన్లు వచ్చాక ముఖాముఖి కలసి మాట్లాడుకోవడం తగ్గింది. ఫేస్ బుక్, ట్విట్టర్లు వచ్చాక అది కాస్తా గోవిందా. ఈ లింకుడిన్ను వచ్చాక పరిచయాలన్ని పీసీ మీదే. ఐ ఫోనో, బ్లాక్ బెరీయో ఉంటే ఇక చెప్పేదెముందీ - ఈ లోకంతో పనేలెదు. మనిషికీ మనిషికీ మధ్య మిగిలింది ఈ డిజిటల్ లింకులే. దీనికి విరుగుడు తెలుగు కళా సమితి వార్షిక వనభోజన సమారాధన. ఈ ఆగస్టు ఏడో తారీఖున. వివరాలకి **38**వ పేజీ చూడండి. తెలుగు వాళ్ళందరూ సెల్ ఫోన్లు, ట్విట్టర్లు, లింకుడిన్నులూ పక్కన పెట్టి ఒకరోజు ముఖాముఖి మాట్లాడుకోవచ్చు, కొత్త వారిని పరిచయం చేసుకోవచ్చు, చక్కని తెలుగు భోజనం తినచ్చు. దయచేసి మర్చిపోకండి. సకుటుంబం గా దయచేయండి.

శ్రీమతి కాశీనాధుని రాధ, శ్రీమతి భావరాజు భారతి గారు సంయుక్తంగా నిర్వహించే సాహితీ సమావేశం కూడా కొత్తవారిని కలవడానికి, పాతవారితో పరిచయం పెంచుకో - డానికీ, తెలియని విషయాలు తెలుసుకోడానికి, తెలిసిన విషయాలు పంచుకోడానికీ అక్కరకి వస్తుంది. ఇది రెండు నెల్లకోసారి బ్రిడ్జి వాటర్ టెంపుల్ లో జరుగుతుంది. తదుపరి సమావేశం జూన్ 25 న మద్యాహ్నం 3 గంటలకి. విషయం "ముళ్ళపూడి వెంకట రమణ జీవితం, సాహిత్యం". బాపు-రమణలు అద్వితీయులే కాదు- అద్వయితులు కుడా. అందువల ఈ సమావేశం లో బాపు గురించి కూడా మాటాడుకోవచ్చు. బాబోయ్ సాహిత్యమా? అనుక్కోనక్క రలేదు. బాపు-రమణ ల సినీమాల గురించి, ముత్యాలముగ్గులో రావుగోపాల్రావు డైలాగులూ, అందాల రాముడి బోటు షికార్లు గురించి చెప్పుకో వచ్చు. (మంఛి ఫలహారాలుండచ్చు. ఎవరికితెలుసు?) వీలుంటే స్వీయరచన ఒకటి పట్టుకురండి . చదువుదాం . బొమ్మలో, కార్టూన్స్ ఏదయినాసరే వస్తారు కదూ ... భవదీయుడు **దివాకర్ పేరి**

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| Ugadi Sambaralu - Maju Bhargava | 6 |
| శ్రీశ్రీ భావ పద చిత్రాలు – కొంపెల్ల భాస్కర్ | 7 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాధం | 13 |
| ఖర - వేమూరి వేంకట రామనాధం | 15 |
| పోస్ట్ చెయ్యని వుత్తరాలు - సి.ఎస్.రావ్ | 17 |
| మాతృదేవోభవ - చింతపల్లి గిరిజా శంకర్ | 25 |
| మరో ప్రపంచపు మహా ప్రభంజనం - శ్యామల | 28 |
| ఆంటి.. ఆంటి! - భావరాజు భారతి | 31 |
| ఒంటరి – పద్మజ వక్కలగడ్డ | 32 |
| పాపల చెలిమి - ఝాన్సీ యెలమంచి | 33 |
| ఇదో రకం వితరణ - రాధిక | 34 |
| వసంత విహారం - రాయపూడి జయ | 35 |
| తెలుగు తనపు వెలుగు జిలుగులు-జె. శ్యామసుందరిశర్మ | 36 |
| అమ్మ - డా. దేవరకొండ వేంకట సుబ్బారావు | 37 |
| వసంతగీతం -తమ్మినేని యదుకులభూషణ్ | 37 |


**Cover:**

**గౌరీ కళ్యాణం - కామేశ్వరి భమిడిపాటి**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service

Ganesh
Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**



తెలుగు కళాసమితి సభ్యులకు మరియు మిత్రులకు నా నమస్కారములు. I write this president's message with mixed emotions after conducting a very successful Ugadi function and loosing the life of a well respected community leader, Arjun Reddy garu in a mindless act of violence. TFAS conducted an electrifying Ugadi Sambaralu on April 16th at the East Brunswick Middel School. Over 900 people attended this event during pouring rain; a reflection of the trust community places on TFAS Executive Committee to conduct a quality entertaining program at every TFAS event. We continue to keep the entry fees low, thanks to the generosity of the sponsors. At the Ugadi program, North American Telugu Association (NATS) came forward and sponsored funds towards the dinner expenses. We appreciate their generosity and will support them in conducting NATS Sambaralu in our area during July 1st thru July 3rd. TFAS members will also receive a 5% discount on their total registration fee. Several prominent individuals from Tollywood, literature, spiritual, cultural and arts from India will be joining this three-day festivity. I hope all of you register early and join in this event.

TFAS also provided assistance during the TANA regional competitions in New Jersey. Several members of the TFAS EC were in attendance and provided logistical support in conducting local competitions. TFAS wishes both NATS & TANA organizations, successful bi-annual celebrations.

I am deeply saddened over the brutal killing of Arjun Reddy garu. He exemplifies the role of a true community leader who cares for the entire community and supports various social causes. As he is settling into a comfortable course into mid-life, it was ended abruptly. As a community, we mourn the loss of a leader and hope that the justice will be served to his family. As a community, we are behind his family 100% until the perpetrator is brought to justice. Recent events of violence on Indian community, especially on Telugu people are extremely alarming and I hope the elected officials make a note of this. Each of us must emphasize this at every opportunity we get, especially during the time of elections where our support is sought; both for votes and financial support. We have a strong voice as a community and we MUST be heard.

We are conducting a Carnatic, semi-classical and devotional vocal and veena concert on May 22nd at the TV Asia Studio in Edison. This event is a brainchild of our secretary Smt. Manju Bhargava. With the assistance of rest of the EC members and other community leaders, she was able to gather enough momentum to pull this off in less than 10-days. We hope you attend the program and enjoy it. It has been and continues to be the tradition at TFAS to recognize and felicitate renowned literary, art, music and cultural guests from India.

We have already started our preparations for the TFAS Annual Picnic. The event will be held at the Johnson Park located along River Road in Piscataway on August 7th. I strongly urge you to not only attend the event but also suggest any new ideas you may have to make it unique and enjoyable to all. As always, we rely on volunteers for their participation and support to encourage attendance.

Many of you have sent emails and made phone calls to congratulate us on the format of our Ugadi function and content. The 4-Ls workshops (Literature, Leadership, Living, and Law) were well attended (some more than the others). Mr. Kris Kolluri's discussion on leadership was very well received by our youth, as it is evident from the photos and the intense look in each attendee's eyes. Given the success of this program, TFAS is collaborating with North American Telugu Association (NATA) to bring a seminar at the Princeton University by Mr. Don Betterton; former Financial Aid advisor. Mr. Betterton will discuss not only on how to prepare for SATs and how to apply to universities but also provide insight into how to position to take advantage of financial assistance at universities. This is a must attend for anyone planning to go or send their children to colleges in the near future. I want to thank Girija and Ram Kolluri garu for identifying Mr. Betterton and Mahender Musuku for arranging the program. This is yet another partnering effort of TFAS with national Telugu organizations.

I am looking forward to seeing you at our next program. Please visit www.tfas.net and continue to look for our upcoming programs. Looking forward to your continued support in making TFAS the Organization of choice for Telugu people. Until next time,

Your President
**Anand Paluri**

-















## TFAS Ugadi Sumbaralu turns into an On-Stage Dance Party

Telugu Fine Arts Society (TFAS) celebrated Sree Khara Nama Samvastradi Ugadi on April 16, 20011 at East Brunswick Middle School. Despite of the torrential rains, there were approximately 1000 people that attended this event. North American Telugu Society (NATS) was a grand sponsor of this event and provided Andhra Vindu Bhojanam.

For the first time in TFAS history, TFAS conducted special 4 L's work shop that included Living, Leadership, Legal, and Literary sessions. All the workshops were a grand success. Former Commissioner of Transportation and President and CEO of School Construction Corporation Sri Kris Kolluri explained leadership and how the Indian, especially Telugu youth can get involved in the mainstream American politics and make a difference. The literary session included reading stories and poem on Vasantha Ruthuvu. Andhra Vindu Bhojanam was served after the workshops included traditional Telugu vantakalu and ugadi paccchadi. Bone Marrow drive was conducted as a part of "Save Vinod" campaign. The Dinner was followed by a non-stop 4 hours prime time entertainment. Just the like the Ruchis of Ugadi Pacchadi that was served at the dinner, TFAS's Cultural Program included variety of flavors: classical dances, movie dances, Fashion Show by younger youth, local music program, a comedy play, a very special Ugadi dance Ballet. The evening ended with a Tollywood Extravaganza by Anuj Gurwara (singer of Panchadara Bomma /Actor), Bhargavi Pillai (of A.R. Rehman troup) and Nikhil (Happy Days fame). The entertainment team from India had everyone spell bound. The young and old all were dancing to the tunes of Magadheera and other recent movies. Executive Committee, President Anand Paluri and team, consisting of Girija Kolluri, Manju Bhargava, Suresh Makam, Usha Akella, Anantha Sudhaker Uppala, Vasant Naidu, Bindu Madiraju and Jai Kureti conducted this successful program in a well-organized manner.

Addressing the crowd during the program, President Anand Paluri said that "after spending one-year as a part of the Executive Committee, it is time to evaluate our performance and set goals for the coming year". He stressed the importance of promoting our culture among the younger generation and how TFAS can play a role. He made a presentation of various cultural and community events TFAS conducted over the past year that included picnic, several classical singing concerts, cultural art competitions and workshops, food and clothing drives, and fund rising events for blind students from India as well as collecting funds for the flood victims in Andhra Pradesh. Over 30 children of ages between 7 and 13 performed a fashion show that reflected the Telugu traditional dress during festivals. Secretary Ms. Manju Bhargava conveyed vote of thanks to all the attendees, sponsors and supports. Guests from NATA, ATA and NATS were recognized during the festivities. Everyone appears to have thoroughly enjoyed the program.

**- Manju Bhargava**

# శ్రీశ్రీ భావ/పద చిత్రాల్లో సాంప్రదాయకత

- భాస్కర్ కొంపెల్ల

ఏనాడూ వెలుతురు చూడని చీకటి కోణం,
దూరంగా ఎక్కడో వినిపించే నక్క ఊళ,
ఘాటెక్కిన గంధకధూమం,
రగులుకునే రాక్షసిబొగ్గు,
కంకాళాల విలయ నృత్యం,
పులిచంపిన లేడి నెత్తురూ,
రాబందుల రెక్కల చప్పుడు
సిందూరం రక్త చందనం...

ఇలాంటివి విన్నప్పుడు మన మస్తిష్కంలో వెంటనే మెదిలే ఒకే ఒక రూపం, చిత్రం... శ్రీశ్రీ.. .... నిజంగా మనకి శ్రీశ్రీ పిచ్చిపట్టిందంటే,

కనుపించే ప్రతి పొగ గొట్టం
వినిపించే శ్రామిక కంఠం.
చిందే ప్రతి శ్వేద బిందువు
నినదించే భావసింధువు.

ఒక్కసారి మహాప్రస్థానం చదివిచూడండి.. మీకంతా అర్థమైనా కాకపోయినా, ఆ గేయం మిమ్మల్ని ప్రభావితుల్ని చేస్తుంది.

మీరు కొద్దిగా మెచ్చినా,
మీ మదిలో మార్మోగుతుంది.
మీకు నచ్చక పోయినా,
మిమ్మల్ని వెంటాడుతుంది.

తెలుగువాడు తప్పించుకోలేని మాంత్రిక శక్తి శ్రీశ్రీ. మరి ఈ శ్రీశ్రీ ఇంతటి శక్తి ఎలా అవగలిగాడు? ఇంతటి ఘనకార్యాన్ని ఎలా సాధించాడు? తెలుగు సాహిత్య చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని కవిగా ఎలా సాధించాడు? ఒక నవకవితా శకానికి ఆద్యుడెలా అయ్యాడు?

ఒక కారణం ఆయన మనతో పంచుకున్న భావ/పద చిత్రాలు. అన్నిటినీ వివరించడానికి సమయం లేదు కనుక ఒకటి రెండింటిని పరిశీలిద్దాం.

ఆయన కవిత్వంలో "మహాప్రస్థానం" సాధించిన విజయం, అది తెలుగువాళ్ళపై వేసినముద్రా, ఏ ఇతర కావ్యం వెయ్యలేదు కాబట్టి, ఆ కావ్యాన్ని ఎక్కువగా ముచ్చటిద్దాం. ఎవరీ శ్రీశ్రీ? ఏమిటి ఇతని బాధ? శ్రీశ్రీ తనని తాను ఇలా నిర్వచించుకున్నాడు.

ఒకే శ్రీ అదే రెండు
అదే చేదు సిరీ అదే
అమరత్వం అసురత్వం
శ్రీశ్రీ ఒక మానవుడు. (ఖడ్గసృష్టి)

అంటే ... "దారి ఎలాంటిదైనా (అసురమైనా..అమరమైనా) కష్టజీవుల బాధను "పలుకుతా, తూచవద్దు, అనుభవించి పలవరించ" మంటాడు శ్రీశ్రీ. ప్రపంచపు బాధంతా శ్రీశ్రీ బాధ .. అని పలవరించాడు చలం (మహాప్రస్థానం - యోగ్యతాపత్రం).

ఇలా తనను తాను నిర్వచించుకోవడంలోనే సంప్రదాయపరిధులలో మాట్లాడుతూ, దానికి వ్యతిరేకమైన భావాలు తననుంచి వస్తాయి ఎదురుచూడమన్నాడు.

అదే శ్రీశ్రీ పాఠకలోకంపై విసిరిన ఇంద్రజాలం..దీనిలో సంప్రదాయకులూ, హేతువాదులూ, నేతివాదులూ అందరూ చిక్కుకున్నారు.

ఇది మనకి జీవితంలో అనుభవమే.. ఎవడికైనా వాడి పరిభాషలో చెపితేనే గబగబా విషయం తలకెక్కుతుంది.

అందువల్ల పాతకాలపు భావ/పద చిత్రాల్నే ఎన్నుకుని కొత్త భావాల రంగులద్దాడు. "మహాప్రస్థానం" మొదటి గేయం లోనే ..

మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
..
నెత్తురు మండే
శక్తులు నిండే
సైనికులారా రారండి!
"హరోం! హరోం హర!
హర! హర! హర! హర!"
హరోం హరా!" అని కదలండి

లయకారకుడైన హరుడు, సందర్భానికి సరైన దైవమే అయినా..ఈ కవిత చదువుతున్నప్పుడు ఆ భావం కలగదు..కాని లయకారకుని స్ఫూర్తి మనని ఆవహిస్తుంది. ఒక పూనకం వస్తుంది. విప్లవవనితను పల్లకిలో మోసుకుని పోయే బోయవాళ్ళలో మనమూ ఒకళ్ళం అని

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**P.O. Box 117**
**719 Inman Ave Suite #201**
**Colonia NJ 07067**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (cell)**
**732-943-7605**
**732-669-7779**
**732-909-7122 (fax)**
**Licensed as CPA in NJ & IL**

**Member: AICPA**
**Member: NJSCPA**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

అనిపిస్తుంది.

అదే కవితలో....

"త్రాచులవలెనూ.

రేచులవలెనూ,

ధనంజయునిలా సాగండి"

అన్నదానిలో, విల్లంబుల్ని పట్టిన అర్జునుని వీరతేజంతో కుదపబడుతూ కూడా, మహాభారతాన్ని తలచుకోం.

జయభేరి అనే రెండవ గేయంలో మొదలు పెట్టడమే..

నేను సైతం

ప్రపంచాగ్నికి

సమిధనొక్కటి ఆహుతిచ్చాను.."

అని. ఇదంతా యాజ్ఞికుల సాంప్రదాయపు భాష. అయినా సరే, దాన్ని వాడి యజ్ఞంలోని సమిధకున్న త్యాగగుణాన్ని తెలివిగా వాడుకున్నాడు.

ప్రపంచాగ్ని అన్నపదప్రయోగం వల్ల మొత్తం రంగంతా మార్చేసాడు శ్రీరంగం. ఏం చేస్తాం..ప్రపంచ బాధ, శ్రీశ్రీ బాధ.

"గంటలు" అన్న గేయంలో..

దేవుని గుడిలో, బడిలో, మడిలో..

ప్రాణము మ్రోగే ప్రతిస్థలములో...

అని, గంటలు సర్వత్రా మ్రోగిస్తాడు.. ఆ నాదప్రభావాన్ని ఎక్కడున్నా తప్పించుకోలేరని తెలియజేస్తాడు.

క్రమశిక్ష శ్రీరామ రక్ష

కార్యానుసాధనకు దీక్ష

కృషి చేసి పెంచాలి నిధులు

ఆమీద పంచాలి సిరులు - మహోదయం (ఖడ్గసృష్టి.)

మహా మానవులైన

మన గిడుగు గురజాడ వీరేశలింగం

మహనీయులను

నా మనః ఫలకంముందు సాక్షాత్కరింపజేసుకొని

నమస్కరిస్తున్నాను

వారిచ్చిన ఆశీర్వాదాలు

తీర్చిదిద్దిన ఒరవడులు

చిరకాలం మన ఆంధ్రావనికి

శ్రీరామ రక్ష

దేవతలౌ మానవులే దీవించాలి

దేశంలో దేవత్వం దీపించాలి. - ఒకటీ-పదీ (ఖడ్గసృష్టి)

శ్రీశ్రీ అనగానే ప్రతి తెలుగువాడికీ గుర్తొచ్చేవి జన్నాధుని రథచక్రాలు...కొందరికి ఇది చైతన్యగీతం..అంతగా ఆలోచించకుండా, ఆవేశపడే వాళ్ళని ఇది భజనపాట అని నమ్మించవచ్చు..ఇంకొందరికి ఉత్తమ గేయం .. ఇలా మనోభావ సంస్కారాల్ని బట్టి మనుషులు దాన్ని అర్థం చేసుకున్నా,

అందర్నీ ఆకట్టుకున్న ఈ కవిత,

అందరినోటా ఆడే పాట,

అభ్యుదయ రసోత్కళిక

కలకత్తా కాళిక నాలిక

రుద్రాలిక నయన జ్వాలిక

ఇదండీ .. శ్రీశ్రీ వశీకరణ సామర్ధ్యం.

సాంప్రదాయ పద్ధతిలోనే అభ్యుదయభావాల్ని మెదడులో నాటడం అన్న ఇతని పద్ధతికి పరాకాష్ట "అవతారం", "ఐ" అన్న కవితలు. వీటికి వేరే వివరణ అక్కరలేదు.

యముని మహిషపు లోహ ఘంటలు

మబ్బు చాటున

ఖణేల్ మన్నాయి.

కనకదుర్గా చండ సింహం జూలు దులిపీ, ఆవులించింది !

ఇంద్రదేవుని మదపుటేనుగు ఘీంకరిస్తూ, సవాల్ చేసింది !

నందికేశుడు

రంకె వేస్తూ,

గంగడోలును కదిపి గెంతేడు !

ఆది సూకర

వేద వేద్యుడు

ఘుర్ఘురిస్తూ, కోర సాచాడు ! (అవతారం)

భూతాన్నీ

యజ్ఞోపవీతాన్నీ

వైప్లవ్యగీతాన్నీ నేను !

స్మరిస్తే పద్యం,

అరిస్తే వాద్యం,

అనల వేదికముందు అస్త్ర నైవేద్యం !

లోకాలు,

భవభూతిశ్లోకాలు,

పరమేష్టి జుకాలు నా మహోద్రేకాలు ! (ఐ)

చివరిగా, శ్రీశ్రీ కవితల మకుటాల్ని చూడండి.

అద్వైతం, ఆకాశ దీపం, ఋక్కులు, అవతారం, ఆశా దూతలు, మిధ్యావాది, జ్వాలా తోరణం, జగన్నాథుని రథ చక్రాలు, మహా సంకల్పం, ఓ మహాత్మా, దేవుడి స్వగతం, సదసత్సంశయం ...

*Best Compliments*

*From*

# Internal Medicine Group

## Arvind Doshi, M.D.

## Aparna Chandrasekaran, M.D.

## Priti Mehta, M.D.

- Health is the only everlasting wealth.
- Prevention is better than cure.

*High Blood Pressure, High Cholesterol and Diabetes are "Silent Killers" and tight control will prevent heart attack and stroke.*

- Participate with most insurance plans.
- In office blood draws.
- Hospital affiliations with JFK Medical Center, St. Peters Hospital and Princeton Hospital.
- All MDs at both locations on weekdays and Saturdays.

**906 Oak Tree Rd. Suite - J**

**South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Road and Park Ave)
Tel: 908-822-2277

**5 Stanworth Road**

**Kendall Park, NJ 08824**
(Between Finergan Ln and New Rd on Rt. 27)
Tel: 732-297-2343

Office Hours:
Mon-Fri: 9 AM – 6 PM
Sat: 9 AM – 2 PM

పదాలు భారతీయ సంప్రదాయాత్మని ప్రతిబింబిస్తూ ఉంటాయి. కవితలేవీ ఆ ఆత్మలకి స్తుతులు కానేకావు.

అవి మనలో కలిగించే భావాలని ఆసరాగా తీసుకుని, మనల్ని ముగ్గులోకి దింపి, తనరంగులు పులమడమే శ్రీశ్రీ ధ్యేయం.

ఆఖరికి, ఖడ్గసృష్టి పేరు పెట్టడాన్ని చూడండి..

వేములవాడ భీమకవి సంహారణకై తన కత్తిని ఎలా తయారుచేసాడో ఒక పద్యంలో చెప్పాడు.

"విషపు ముద్దని లోహంగా, పిడుగుల్ని సమ్మెటపోట్లుగా, శివుని మూడో కన్ను కొలిమిగా, ఆదిశేషుని కోరలు పట్టకార్లుగా వాడి, యముడు ఒక కత్తి తయారు చేసాడట ..

ఆ పద్యమే తన కావ్యానికి పేరు పెట్టడానికి స్ఫూర్తి అన్నాడు శ్రీశ్రీ..

అందువల్ల ఈ మహాకవి పద చిత్రాలు చాలా వరకూ..

మనకు బాగా పరిచయమైనవే..

మన నాడుల్లో నానుతున్నవే..

వాటి పట్ల మనకున్న భావ గాఢత ఎంతంటే..అది ఎంతో మనకే తెలియదు.

ఆ గాఢతని వాడుకుంటూ, అవే చిత్రాలకి వేర్వేరు రంగులు పులిమి మనపై వదిలాడు.

అందువల్ల.... అవి ఈనాటికీ మన మనసుని వదలటల్లేదు. అవి చదువుతున్నప్పుడు.. ...

పేరే భావాలు, వేరే అర్థాలు చెవిలో

గిరగిర గిరాగిరాగిరాం భ్రమణం..

మన మనస్సు ఒక ఉన్మాద, వశీకృత స్థితిలో ..

ఏవో

ఏవేవో ఏవేవో

ఘోషలు వినబడుతున్నాయ్

గుండెలు విడిపోతున్నాయ్

ఎవరో

ఎవరెవరో ఎవరెవరో

తలవిరబోసుకు

నగ్నంగా నర్తిస్తున్నారు! భయో

ద్విగ్నంగా వర్తిస్తున్నారు!

అంటూ మనంకూడా భాషిస్తాం ఘోషిస్తాం..టాం టాం..

వాడే భాష, పదాలు పాతకాలానివే,

అయినా ...

అదంతా వీర గ్రాంధికమే

అయినా..

సంస్కృతభూయిష్టమే

ఏమైనా..

వాటి రస, భావ స్ఫూర్తుల్నీ,

అవి మన మనసులో కలిగించే ప్రకంపనల్నీ,

అవి మన మస్తిష్కంలో పుట్టించే రాసాయనిక చర్యల్నీ..

అన్నింటినీ

తనకి అనుకూలంగా మల్చుకోగలిగాడు శ్రీశ్రీ.

ఆతని సినిమా పాటలు చూడండి. "నా హృదయంలో నిదురించే చెలీ!" అన్నపాట విని "ఎవరండీ ఆ చెలి?" అని అడిగారట ఎవరో.

"విప్లవం నా చెలి" అన్నాడట శ్రీశ్రీ. ఆ పాటని ఆ భావంతో మళ్ళీ విని చూడండి. అర్థవంతంగానే అనిపిస్తుంది.

అలాగే ప్రబంధ కవిత్వంలా వ్రాసినా విప్లవ రాగాలు వినిపిస్తూనే ఉంటాయి అతని పాటల్లో..

తూరుపు సిందూరపు మందారపు వన్నెలలో

ఉదయరాగం హృదయగానం.. (మనుషులు మారాలి)

ఒకచోట ఈయన వాడే పదచిత్రాలు సాంప్రదాయిక తారక మంత్రాలు

వేరొకచోట ఈయన వాడే భావచిత్రాలు ఆర్షధర్మానికి కొత్తగా చెప్పే భాష్యాలు.

మరొకచోట ఈయన కుంచించే వ్యంగ్యచిత్రాలు మనలోఅస్థిగత సంకుచితాలు.

ఆదిశంకరాదులు స్థాపించిన అద్వైత భావాలు ప్రజానీకాన్ని ప్రభావితం చేసాయి, చేస్తూనే ఉన్నాయి.

అతి క్లిష్టమైన ఆ భావాలు సామాన్య జనానికి తప్పుగా అర్థమయాయి.

(జగం మిధ్య అంటే.. ప్రపంచంలో ఉన్నవన్నీ లేవని కాదు... అసలైన సత్యం ఇవి కావు వేరొకటి ఉంది.. దాన్ని అన్వేషించాలి అని..)

శ్రీశ్రీ అలాంటి తప్పుల్ని సరి చెయ్యాలని చూడలేదు. అది అతని ధ్యేయంకాదు.

అది ప్రజలకి ఎలా అర్థం అయింది.. అందువల్ల వచ్చిన అనర్థాలేమిటి అన్నదే అతనికి ముఖ్యం..

తప్పుగా అర్థమవుతున్న ఆ బాట వదిలెయ్యమనడమే అతని ఉద్దేశ్యం.

కష్టజీవికి అటూ ఇటూ కొమ్ము కాసే వాడే కవి అని నమ్మి, కొమ్ము కాయడానికి ఏదైనా వదులుకోమంటాడు ఈ మహాకవి.

అటువంటి మహాకవి శ్రీశ్రీ కి వందేళ్ళు నిండిన సందర్భంలో ఇవే నా జోహార్లు..



Raja Kanukollu
Broker Associate

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage….. Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis….just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu……….***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

# మెఱపులు:అనుకొనని వ్యాసం

**- వేమూరి వేంకటరామనాథం**

ఇటీవల (నవంబరు 21, 2010) మిత్రులు చాలమంది నన్ను చర్చాంశంగా చేసి జరిపిన ఉత్సవతుల్యమైన సభలో ఎందఱో ఉపన్యాసాలిచ్చారు. చివరకు భోజనం చల్ల పడుతున్నదన్న ఆంక్షకు లోబడి సభాక్రమ - అనుగుణంగా నేను కొన్ని మాటలు చెప్పాను, ఎంతో కుదించిన భావాలతో, వైయుక్తిక సందర్భాలు స్పృశించకుండా - అందఱకు నా అభివందన తీయటం మించి - నాఉపన్యాసంలోని అంత్యోక్తులు మెఱపులకు అనుగుణంగా ఉండునట్లు - ఆ నాడు నేను వెలువరించినదే కడు సంక్షిప్తం గా ఉంది - ఈ వ్యాసం లో సమర్పిస్తున్నాను.

సందర్భం అది అన్న మాట మరిచి పోయి, ఈ విషయాలకు గల నిక్కమైన తాత్పర్యం గ్రహించండి, అని పాఠకులను కోరుతున్నాను.

నేనానాడు సభలో విశదం చేసినట్లు, ఈ సూక్తులు నేను కనిపెట్టినవి కాదు. అనుభవం వల్ల, అనేక మానవప్రవర్తన విషయకములైన సందర్భాల వెనుక - తెరలో ఈ అంశాలు సమర్పిస్తున్నాను.

తొలుదొల్త సులభంగా తోచే ఒక వాక్యం వ్రాస్తున్నాను: వయస్సు అన్నది అచర్చనీయాంశం; జ్ఞానం అన్నది దానికి తప్పక సమానాంతరంగా ఉంటుందా అన్నది క్లిష్టమైన ప్రశ్న. మఱి నేనీ విషయ సంగ్రహం ఎందుకు వ్రాస్తున్నాను, అన్నది ఎవరైనా రేకెత్తించ దగిన ప్రశ్నయే. అయినా వినండి.

ఒకటి. నాకు అన్ని ఆంక్షల కన్న మున్ముందుగా తోచే విషయం పేర్కొంటాను. వయసు పెరిగిన కొలది తనకు భౌతికవాంఛల యెడ తాపత్రయం తగ్గాలి; మఱొక విధంగా చెప్పవలెనంటే, తగ్గించుకొనాలి. ఇది భగవద్గీత లో అతి విశదంగా-పునరుక్తి పరంగా కూడ చెప్పబడింది. ఈ సూత్రం ఏ ఒక్క మతానికి చెందదు. మానవ జాతి అంతకు ఏ మతం వారికైనా ఇది ధ్యేయమే వాంఛలు దక్కించుకొనే శక్తి క్రమంగా నీరసిస్తుంది, అనికాదు ఇక్కడి భావం; దానిని జాగ్రత్తగా ఫలవంతంగా అరికట్టుకో వలసిన విధి మానవునికి ఉన్నది, అని.

రెండు: ఎవరిలోనైనా కల తప్పులను ఎన్నుతూ ఉండటం మానివేయాలి, కనీసం అలా చేయటం క్రమ వృద్ధిలో తగ్గించాలి. ఈ సూక్తిని అర్థం చేసికొనటంలో ఒక చిన్న విషయం గమనించాలి. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే, ఊరుకోన టమేనా, లేక వారికి ఎత్తి చూపాలా, అన్న అతి సాధారణ ప్రశ్నకు సమాధానం సులభమే: వారిని మంచి త్రోవలో పెట్ట వలసిన ధర్మం పెద్దలకు ఉన్నది కనుక, నిశ్చయంగా పరిస్థితి తనకు గోచరమైనప్పుడు, తగు విధంగా వారిని సన్మార్గంలో కి తీసుకు వచ్చే విధంగా వారి యెడ ప్రవర్తించాలి. ఎలాగో ప్రభుత్వ శాసనాల క్రింద వారిక తగిన "గౌరవం" దక్కుతూనే ఉంటుంది గదా. వాటికి మించిన ఇంద్రుని వంటి వ్యక్తులను గూర్చి కూడా ధర్మరీత్యా తగు చర్చావికాసం పిన్నలకు సమకూర్చాలి.

మూడు: కార్యకలాపంలో మంచిదన్నది యేమో మనకు ఏ కొంత గానో – చాలా పట్ల ఎక్కువ గానే – తెలుస్తుంది. కాని ప్రధానంగా అది మన ఆచరణ పథకంలో స్వచ్ఛంగా ఇమిడియుండాలి. ఇక్కడ ఒక ముఖ్య సమస్య ఏమంటే , అది స్వీయ ప్రయోజనానికి ప్రోత్సాహకరం గా ఉంటుందా, లేక ఏ కొంతగానో వ్యతిరేకబీజాలను కలిగి యుంటుందా, అని. అలాంటి సందర్భాలలో మన ప్రవర్తన రీతిని నిర్ణయించుకొనటం అనుకున్నంత సులభం కాదు.

నాలుగు: చాల ముఖ్యమైన సూచన: కాలము వ్యర్థము చేయ వద్దు. ఒక విచిత్రమైన సృష్టి రహస్యమేమంటే, కాలమన్నది తుది లేని భగవల్లీల; కాని ప్రతి మానవునకు తన కాలానికి తుది ఉన్నది. అది ఎన్నడు సంభవిస్తుందో ఎవరి కెరుక? ఆర్థిక విద్యార్థులకు చిరపరిచితమైన భావం ఇక్కడ కాలానికి వర్తింపం జేయవచ్చును. అదేమనగా, మితముగా ఉన్న వస్తువును వాడుకోనటం లో ప్రత్యేక జాగ్రత్త వహించవలె నని. కాలం యొక్క పరిమితికి మిగత వస్తువుల – లేక సౌకర్యముల –పరిమితికి కన్నా ఒక విశేషగుణం ఉన్నది. అది ఏమంటే, ధనం వలె కాక అది ఎంత తక్కువగా ఉన్నదో – ఒక మనిషి పట్ల – అతడెఱుగడు. చాకచక్యం గల వైద్యులు కూడ – అంతిమదశ ధృడంగా కనపడినప్పుడు తప్ప – ఈ విషయం పై నిర్ధారణ గా చెప్పలేరు. అందువలన చేయ వలసిన – లేక చేయదగిన – పనులు చేతనైనంత వఱకు సకాలంలో నిర్వర్తించటానికి స్పష్టమైన ప్రయత్నం చేస్తూ ఉండాలి. ఈ సడింపు కాదు కాని, అదే పనిగా టి.వీ. మొదలైన కాలహరణ వ్యావృత్తులలో పొద్దు బుచ్చుతూ ఉండటం దీర్ఘకాల దృష్ట్యా అంత హితకరం కాదు. సాధారణంగా చాల యిళ్ళలో పిల్లలకు టి.వీ. చూసే కాలపరిమితులు - కార్యక్రమాలు కూడ - ఏర్పఱచబడటం మనం గమనిస్తూనే ఉన్నాము గదా. పాపం చిన్న పిల్లలు ఆ ఆంక్షలను అతిక్రమించ లేరు - వారి మంచికే. పెద్దలయిన పిదప కూడ వాటిలో గల మూల ప్రయోజనం - వయసుకు తగినట్లు - ఎవరికి వారు నిర్ణయించుకుని, తిరిగి రాని కాలం వ్యర్థం చేసికొనటం అరికట్టుకొనాలి. టి.వీ. ఒక తేలిక ఉదాహరణగా సూచించాను గాని, ఎవరి దినచర్యలో

వారు దీనికి సమానాంతరమైన కాలహరణ - ఆకర్షణ లేవియో గమనించి అవి తగ్గించుకొన ప్రయత్నించటం మంచిదని నా అభిప్రాయం.

అయిదు: దీనికి సమానాంతర మైన ముఖ్య సూచనా. నాకు ప్రత్యేకంగా అనుభవప్రాయంగా ఆనందం కూర్చేవి. మాట్లాడటం. వీలయినంత వఱకు తగ్గించుకొనటం మంచిది – ముఖ్యంగా సభలలో, ఉపన్యాసాలిచ్చే సందర్భంలో. మఱియే యితర ప్రయోజనం కలుగకపోయినా, ఊపిరికి ప్రయాస తగ్గుతుంది. ఇది ఆరోగ్యసూత్ర దృష్ట్యా మంచిదే; అంతకు మించిన ప్రయోజనం ఏమంటే, ఉపన్యాసంలో కాని వ్యాసరచనలో కాని మాటల అదుపు, కుఱచతనం ఉన్నప్పుడు, కొద్ది మాటలలో ఉన్న భావం వెలువరించ గలిగే ప్రజ్ఞ అభివృద్ధి చెందుతుంది. మాటలు పెరిగిన కొలది భావం పలుచపడటమే కాక, అనుకొనని తప్పులు ప్రవేశించటం మొదలుకాగలదు. ఈ రచనా - లేక వాచా - సౌష్టవం అలవడినకొలది క్రమంగా రచయితకే -వక్తకే - ఆనందం ఇనుమడిస్తుంది. ఎదుటివారి కాలహరణం కలిగించే యిక్కట్టు తగ్గుతుంది.

ఆఱు: వ్యక్తికి విద్యవృద్ధి అయిన కొలది, విజ్ఞానం తన సొత్తుగా విపులీకరిస్తుంది. ముఖ్యంగా సాంకేతికశక్తి, వివిధవిషయములను గూర్చిన తెలివి ఈ దినాలలో చాల మందికి అత్యవసరం; అంతేకాక అది సమకూర్చుకునే ప్రయత్నంలో వారు నిమగ్నులైయుంటారు. ఇది సహజ విషయమే. కాని సమానాంతరంగా వారిలో జ్ఞానం స్థిరంగా నాటుకొని యుంటుందా అన్నది వేఱే విషయం. గుహునికి, ఏకలవ్యునకు విజ్ఞానం అతిపరిమితమే. కాని జ్ఞానం - వారికి తెలియకుండానే - వారిలో పెంపు చెందింది.

ఒక చిన్న ఉదాహరణతో ఈ అంశం సమాప్తి చేస్తాను. మొన్ననే నా మిత్రుడొకని యింటికి వెళ్ళాను. ఆయన గట్టి వైద్యుడు. కాని వాని గృహంలో నన్ను అవ్యాజంగా ఆకర్షించినది. ఒక పెద్దమేరను చక్కగా భక్తి యుక్తంగా అమర్చబడిన దైవచిత్రపటాలు. ప్రదర్శనకు కాక నిక్కమైన మనస్సిద్ధి తో కూర్చబడిన కొలువు వేదిక అది. దైవభక్తి కలవారు ఇలా చేయవలెనని కాదు నాభావం, ఇలా చేసిన వారి మనస్సులో దైవభక్తి ఎంత గాఢంగా నాటుకొని యున్నదో, అన్న సద్విషయం నేను చెపుతున్నాను.

ఇలా వ్యాసం పొడిగించకుండా, పై విషయాల మీద వ్రాయదలచినచో ఎంతో ఉన్నా, నాఊహలు - "ఏండ్ల సాగులో పండిన పంటగా" మీ ముందు సమర్పించటానికి సాహసిస్తున్నాను. దీనికి బీజం నా అర్హత కాదు, నాలో పొంగి పొరలే ఉత్సాహం.

నిన్నటి వఱకు నేను అనుకొనని వ్యాసం ఇది.

క. పండితునకు తగు "శాలువ"
పండిత జనులిచ్చి నపుడు వస్త్రము, విలువన్
రెండింతలు జృంభించును
పండిన మావికి గలట్టి వాసనవోలెన్

క. పది మంది లోన మెల్లగ
ముదుసలినని నను గుఱించి మ్రొగిరి; అయినన్
ముదమొసగు మేలిభోజన
మొదవె నుపన్యాసగోష్ఠి ముగిసిన పిదపన్

క. క్షణ మాగక వెనుదిరుగక
అనయము ముందడుగు వేయు నట్టిది కాల
మ్మును విశ్వోజ్జ్వల సూత్ర
మ్మున కీ వేడుక యొకింత మురిపము కూర్చున్


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

**Office hours:**
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

# ”ఖర “

- **వేమూరి వేంకట రామనాధం**

క. ”ఖర “ యన ‘వాడిమి’ “వేడిమి”
తెరగున శబ్దార్ధ వేది తెల్పును; ప్రకృతి
స్ఢిరగుణ సమస్తమున కం
తరమున నిది నిలిచియుండ నగు  గుప్తముగా. (౧)

క. తలపును త్రచ్చెడు వాడిమి,
తలపెట్టిన చేతలందు తగు వేడిమియున్
పలువురనేలు దొరలలో
నెలకొల్పుము, తగిన బలిమి నీకుండినచో. (౨)

క. గిరగిర నిరతము తిరిగెడు
ధరావలయ దీక్షలోన దక్కితి విట మా
సరసన, క్రొత్త సుఖమ్ములు,
ఖరా, యొసంగం గలట్టి కాలద్యుతిగా. (౩)

క. నీ యొక యేటి కొలువులో
మా యిరవున రేగుచున్న మాయోద్ధూత
శ్రేయో విరోధములపై
మ్రోయింపవో  కంచు డక్క రూక్ష ప్రజ్ఞన్. (౪)

క. కొన్ని  దశాబ్దమ్ముల, వె
 న్క న్నేర్వని వక్ర బుద్ధి గంతులలో, భా
గ్యొన్నత్యము సంభవమౌ
నిన్నటి యరిష్ట గతి  సహించుదువె, ఖరా. (౫)

క. సహియింపక, కోకిల వలె
కుహుకుహు మని యలతి కూత కూయుట కన్నన్,
అహరహము  దుష్టచింతన
గుహలుగ నివసించు ప్రజకు కూర్చుము సిగ్గున్. (౬)

క. అది చాలదు; ఉప్పెన గా
లి దుమారము వోలె ప్రజ చలించి యపూర్వ
ప్రధనోద్వృత్తిని క్షేమ
ప్రదమౌ రాచరికమందు భాగ్యము తెమ్మా. (౭)

క. ఖర నిర్మలమౌ జ్ఞాన శి
ఖర ద్యుతినే కల్ల జేయగా, ననిమిషు డా
ఖరకరు సాక్షిగ వ్యర్ధ ము
ఖర ప్రకృతి యంటకుండు గాక జనాళిన్. (౮)

## అర్ధములు

(౧) వేది=విద్వాంసుడు; అంతరము=నడిమి చోటు; స్తిర=నిలుకడయిన.

(౨) త్రచ్చెడు=చిలికెడు.

(౩) ద్యుతి=కాంతి; సరసన=సమీపమున.

(౪) ఇరవు=స్ధానము; మాయోద్ధూత=మాయ వలన మీదకు కదలింప బడిన; శ్రేయో విరోధములు=ధర్మములకు అడ్డంకులు; రూక్ష=కరకైన; కొలువు=ఉత్సవ విశేషము.

(౫) అరిష్ట=కీడు.

(౬) అహరహము=ప్రతి దినము.

(౭) ప్రధన=యుద్ధము; ఉద్వృత్తి=గర్వము.

(౮) అనిమిషుడు=వేలుపు; ఖరకరు=సూర్యుడు; ముఖర = అసందర్భ వచనము లాడునది.


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
GEMOLOGICAL INSTITUTE OF AMERICA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

## పోస్టు చెయ్యని ఉత్తరాలు

## (ఆధ్యాత్మిక వాద, భౌతిక వాదాల సమన్వయం) – సమీక్ష

- **సి.ఎస్. రావ్**

గోపీచంద్ గారు ప్రఖ్యాత హేతువాది త్రిపురనేని రామస్వామి చౌదరి గారి కుమారులు. సహజంగానే బాల్యంలో వారి నాన్నగారి తాత్విక చింతనతో ప్రభావితులయ్యారు. కానీ వారి వ్యక్తిత్వంలోని చాలా గొప్ప గుణం ఓపెన్మెండెడ్నెస్స్. ఎటువంటి ప్రెజుడీసెస్ లేకపోవటం. సత్యాన్వేషణే ఆయన ధ్యేయం. ఎవరు చెప్పిన దాంట్లోంచి అయినా మంచి ఉంటే స్వీకరించే సద్బుద్ధి, సంసిద్ధత ఆయన నైజం. మార్క్స్, లెనిన్ ల సాంఘిక న్యాయాన్ని అద్వైతంలోని మోనిజాన్ని, గాంధీ గారి తాత్విక చింతనలోని నీతిని నెహ్రూ గారు మెచ్చుకొనడాన్ని సంతోషంతో ఉదహరిస్తారు. నెహ్రూజీ శాస్త్రీయదృక్పధాన్ని స్వాగతిస్తారు. నెహ్రూజీ ఎప్పటికప్పుడు నూతనజ్ఞానాన్ని తనలో కలుపుకుంటూ విశాలమవుతూ ప్రయాణం చేసుకపోతున్నారని కితాబిస్తారు. "ప్రకృతి గర్భం లోని అద్భుతాలు నన్నెప్పుడూ తన్మయుణ్ణి చేస్తాయి" అని నెహ్రూజీ అన్నప్పుడు సంతోషంతో ఐన్స్టెన్ మాటల్ని గుర్తుచేసుకుంటారు. ఐన్స్టెన్ అంటారు: "The most beautiful and the profound emotion we can experience is the sensation of the mystical. It is the power of all true science."

అంటే భౌతిక ఆధ్యాత్మిక వాదాల సమన్వయాన్ని గోపీచంద్ కోరుకుంటున్నారన్నమాట. విల్బర్ మార్షల్ అర్బన్ వ్రాసిన "బియాండ్ రియలిజం అండ్ ఐడియలిజం" అనే గ్రంథం లో ఆయన "ఏ తత్వ వేత్త పూర్తిగా వాస్తవిక వాదిగా కానీ, పూర్తి భావవాదిగా కాని అవడానికి వీలులేదు. పరిపూర్ణ తత్వ శాస్త్రం లో ఈ రెండూ ఉండాలి," అనడం గోపీచంద్ గుర్తు చేస్తారు. గోపీచంద్ తనను భౌతికవాదిగానే చెప్పుకుంటారు. కానీ తాను నమ్మిన సిద్ధాంతానికి బందీ కాకుండా తన అనుభవంలోకి వస్తున్న కొత్త విషయాలను స్వీకరించి తాను నమ్మిన సిద్ధాంతంతో సమన్వయం చేసుకుంటూ పురోగమిస్తారు. నిత్యసత్యాన్వేషణతో ఓపెన్మెండెడ్ గా ముందుకు సాగిపోవడం ఆయన గొప్పదనం.

భౌతికవాదులు పదార్థం నుండే అన్నీ వచ్చాయంటారు. కానీ ఏదీ స్థిరంగా ఉండేది కాదు. అంతా మార్పుకు లోనయ్యేదే. మార్పు స్థిరపరిణామంలో చోటు చేసుకుంటుంది. మార్పు ఎక్కడనుండో రాదు. పదార్థం నుండి మనసు వచ్చింది. మనసు నుండి జ్ఞానం వచ్చింది. ఎప్పటికప్పుడు అనుభవం లోకి వస్తున్న జ్ఞానాన్ని పాత సిద్ధాంతాలకు కలుపుకుని మానవుడు పురోగమించాలంటారు గోపీచంద్.

ఆర్థిక శక్తులే కాక మరికొన్ని శక్తులు కూడా మానవుని మీద ప్రభావాన్ని చూపుతాయనే కార్ల్ మాన్ హీం మాటల్ని గోపీచంద్ ఉదహరిస్తారు: అవి హెరిడిటీ, సమిష్టి జీవితం, సంస్కారం లాంటివి. మేధావులమీద భావ బలానికి, జ్ఞానానికి ఉన్న ప్రభావం ఆర్థికశక్తులకు ఉండదు. ప్రొలెటేరియట్ విప్లవానికి లెనిన్ నాయకత్వం వహించటం భావబలం వల్లే జరిగిందంటారు. మనిషి మారి పరిస్థితులను మార్చాలంటారు.

మనిషికి పరిస్థితులనధిగమించి ఆలోచించగల శక్తి ఎలా వచ్చిందని గోపీచంద్ ఆలోచించారు. ఆ శక్తి మానవుడికి పదార్థంలో అంతర్లీనంగా ఉన్న శక్తి అయి ఉండాలి. భావశక్తి గురించి ఆధ్యాత్మికవాదులు ఎక్కువగా కృషి చేసారని భావించి ఆధ్యాత్మికవాదాన్ని అధ్యయనం చేసారు. ప్రాచ్య, పాశ్చాత్య తత్వ వేత్తల ఆలోచనా రీతులను ఆకళింపు చేసుకున్నారు. అరవిందులవారు ద్వంద్వాలగా కనబడేవన్నీ ద్వంద్వాలగా కాక ఒకే వస్తువు యొక్క రెండు గుణాలని చెప్పడం గోపీచంద్ గారిని అబ్బురపరచి ఆనందపరచింది. ఐన్స్టెన్ చెప్పిన రెలటివిటీ సిద్ధాంతం ప్రకారం, పదార్థం శక్తిగా, శక్తి పదార్థం గా మార గల వని చెప్పిన మాటలు తళుక్కుమని మెరిసాయి. కానీ దైవికశక్తి ఒకటి ఉందనీ అది తన ఆదర్శాన్ని నెరవేర్చుకోవడానికి పదార్థానికి ఉపయోగించుకుంటూ ఉంటుందనే వాదం మీద ఆయనకు నమ్మకం కుదరలేదు. కానీ గోపీచంద్ విశిష్ట గుణం ఓపెన్మెండెడ్నెస్స్ అనుకున్నాం కదా. అరవిందులు నుడివిన దైవికశక్తి అనుభవంలోకి రావడానికి వారు చెప్పినట్లే యోగసాధనతో అతీతమానసిక ప్రవృత్తి ద్వారా సాధ్యమవుతుందేమోనని భావించారు. అదే ఇంటెగ్రల్ యోగా ద్వారా.

గోపీచంద్ తాను భౌతిక వాదినేనని చెప్పుకున్నా తన జీవిత పరిణామక్రమం లో తన తాత్విక చింతన క్రమక్రమానుగత వికాసం ద్వారా ఆధ్యాత్మిక వాదానికి కొంత దగ్గరవుతూ, ఆ మేరకు భౌతికవాదానికి దూరమవుతూ పోయారని అనిపిస్తుంది. ఆధ్యాత్మికవాదులనేదేమిటంటే ఇటీవలి శాస్త్రజ్ఞుల పరిశోధనల వల్ల పదార్థానికి అసలు అస్తిత్వమే లేకుండా పోయిందని, విభజించుకుని చూడగా చూడగా మిగిలేది శక్తే గనుక శక్తే భిన్నరూపాలు ధరిస్తుందని అంచేత భౌతికవాదం తప్పని ఋజువయిందని అంటారు. కానీ గోపీచంద్ గారు ఈ అభిప్రాయంతో ఏకీభవించరు. దీని అర్థం పదార్థం పదార్థంగా ఉండటంలేదని మాత్రమేనని పదార్థం, చైతన్యం ఒకే వస్తువు యొక్క రెండు గుణాలని చెప్పడమేనని

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

చెపుతారు. ఈ మానసిక శక్తి కూడా పదార్థ పరిణామంలో నుండే వచ్చిందంటారు. "ప్రకృతి నియమాలను అర్థం చేసుకోవటం వల్ల వచ్చే జ్ఞానమే నిజమైన జ్ఞానమని" లామార్క్ చెప్పటాన్ని గోపీచంద్ నిజమని నమ్ముతారు. జ్ఞానము, మనస్సు ఒకటి కాదనీ, మనస్సు వల్ల పుట్టి జ్ఞానం మనస్సునే మారుస్తుందంటారు. ఆయన జ్ఞానాన్ని నమ్ముతారు. జ్ఞానమంటే తెలుసుకునేవారికి, తెలుసుకోబడేదానికి ఉన్న సంబంధం యొక్క ఫలితం. జ్ఞానం సంఘాన్ని మారుస్తూ తాను మారుతూ పురోగమిస్తుంది. గోపీచంద్ గారు భౌతికవాదే అయినా భౌతికవాదం లోని లోపాల్ని ఎత్తి చూపటం ఆయన నిష్పక్షపాత వైఖరిని తెలియజేస్తుంది. ప్రకృతి పరిణామక్రమంలో జ్ఞానాన్ని ప్రత్యేక శక్తిగా గుర్తించలేకపోవటం భౌతికవాద లోపమంటారు. దయ, సత్య, శౌచాల ప్రాముఖ్యతను అది గుర్తించటం లేదు. సైన్స్ ని, తత్వశాస్త్రాన్ని, ధర్మశాస్త్రాన్ని సమన్వయ పరచి వాటికి మన జీవన విధానంలో చోటు కలిగించాలంటారు. ప్రకృతి యొక్క, సంఘం యొక్క క్రమక్రమానుగత పరిణామంలో మానవుని యొక్క భావాలను, మానవుని నిర్మాణాత్మకమైన కృషిని హేతు, భౌతికవాదాలు విస్మరించాయి. మానవుని ఊహాశక్తిని, అతని స్వతంత్రతను పరిగణన లోకి తీసుకోలేకపోయినవి. కాబట్టి హేతువాదాన్ని, ఊహా వాదాన్ని సమన్వయం చేయాలంటారు గోపీచంద్.

గోపీచంద్ గారి అభిప్రాయం ప్రకారం మన ఆధ్యాత్మికవాదులు, భౌతికవాదులు, పరస్పరం నేర్చుకోవాల్సిన విషయా లున్నాయంటారు. ఇద్దరూ ఈ ప్రపంచం ఒకే వస్తువు నుండి పరిణామం చెందిందంటారు. అయితే భౌతికవాదులు పదార్థం పునాది అంటే, ఆధ్యాత్మికవాదులు సర్వం 'ఆత్మే' నంటారు. సాంఖ్యులు ఉపనిషత్తులలో నిర్దేశింపబడిన బ్రహ్మం ప్రకృతే నన్నారు. బ్రహ్మం సత్యమయినపుడు ప్రకృతి సత్యమే అవ్వాలిగా? ఇటీవల సాంఖ్యులు ప్రకృతి, పురుషుడు రెండూ ఒకే వస్తువు యొక్క గుణాలని చెపుతున్నారు. కారణం, కార్యం, ఒకటే నంటున్నారు. కారణం కార్యరూపం ధరిస్తుంది. కార్యం బహిర్గతం కాకముందు కారణంలో అంతర్లీనమై ఉన్నది. ఏదీ కొత్తది పుట్టదు. అంతకు ముందు అంతర్లీనమై ఉన్నది బహిర్గతమవుతుంది. దేనికీ నాశనం లేదు. మనం నాశనమయిందని అనుకున్నది మళ్ళీ కారణంలో అంతర్లీనమై ఉంటుంది. కానీ బౌద్ధం ఉపనిషత్తులకు పూర్తిగా వ్యతిరేక సిద్ధాంతం అంటారు గోపీచంద్. పైకి కనబడే ఈ మార్పులవెనక మారని ఆత్మ ఒకటి ఉందని ఉపనిషత్తులంటాయి. బౌద్ధం ఈ వాదాన్ని అంగీకరించదు. ప్రతివస్తువు, ప్రతిదీ ఎల్లప్పుడూ మారుతూ ఉంటుందని, కార్యమూ, కారణము వేరనీ, కార్యం కారాణాన్ని నాశనం చేసి పుట్టుకు వస్తుందనీ, ఈ కార్యం రాబోయె కార్యానికి కారణమవుతుందనీ చెపుతారు. కానీ బౌద్ధం పునర్జన్మలను ఒప్పుకుంటుంది. వైశేషిక ధర్మం అటు ఉపనిషత్తులను ఇటు బౌద్ధాన్ని కూడా విమర్శిస్తుంది. వైశేషికులే మొదట అణుసిద్ధాంతాన్ని నిర్మించారు. ఆ ఘనత వారిదే. అస్తిత్వానికి కారణం స్థిరం గా ఉండే అనేకమైన అణువుల సముదాయమని వారు చెబుతారు. వీటి సమ్యోగం వల్ల ప్రపంచం ఉద్భవించింది అంటారు. కనిపించే భేదాలు అస్తిత్వంలో ఉన్న గుణాలవల్ల వచ్చిన భేదాలని చెబుతారు. ఈ ఆలోచనా ధోరణులన్నీ మనపూర్వీకుల భావస్వాతంత్ర్యాన్ని చాటుతాయి. వేదాంతశాస్త్రం గొప్పదనం భౌతిక ఆధ్యాత్మికవాదాల సమన్వయీకరణ అంటారు గోపీచంద్.

మానవుడు వేరు ప్రకృతి వేరు కాదు. మానవుడు ప్రకృతి యంశే. మానవుని మానసిక శక్తి అతని ప్రత్యేకత. మానవుడు ప్రకృతిని అర్థం చేసుకోవాలంటే తన్ను తాను అర్థం చేసుకుంటే చాలు. యోగసాధన లో తన్ను తాను అర్థంచెసుకోవటానికి ప్రయత్నించే మానవునితో తనకు అభ్యంతరం లేదంటారు గోపీచంద్. అంటే ఆధ్యాత్మిక, భౌతికవాదాల సమన్వయీకరణకు ప్రయత్నిస్తున్నారన్న మాట. ఆధ్యాత్మికవాదులు మానవుని సమగ్ర స్వరూపం తెలిసికొవటానికి ప్రయత్నించినట్లు గోపీచంద్ భావిస్తారు. "నేను ఆధ్యాత్మికవాదాన్ని అంగీకరించను. అయితే అందులో నాకు నచ్చిన భావాలను నేను నమ్మిన సిద్ధాంతంలోకి తెచ్చుకోవటానికి వెనుదీయను" అంటారు.

క్రమక్రమేణా ప్రకృతి నియమాల నుంచీ ప్రకృతి స్వభావం నుంచీ మానవుడు స్వతంత్రత పొందేట్లు చేయటం పరిణామం ఆదర్శం అనిపిస్తుంది అంటారు. కారణం మానవునికి ఆలోచనా శక్తి ఉంది. అది మానసికశక్తివల్ల వచ్చింది. ఇది ప్రయత్నం వల్ల మరింత వృద్ధి చేసుకోవచ్చు. అరవిందులవారి ప్రకారం స్వతంత్రతను పొందాలంటే ప్రకృతి స్వభావాన్ని అధిగమించగలిగిన మనస్తత్వాన్ని సంపాదించాలి. మానవుడు త్రిగుణాతీతుడు కావాలి. కోర్కెలు మననుంచి రాలి పోయినపుడే మనం ఆ స్థితిని పొందగలం. ఒక స్థితిలో విముక్తి పొందాలనే కోర్కె నుండి కూడా మనం విముక్తి పొందవలసి వస్తుంది అనే మాటలు చాలా అర్థవంతంగా ఉన్నవని గోపీచంద్ సంతోషిస్తారు. పదార్థవిజ్ఞాన శాస్త్రాన్ని, మనస్తత్వ శాస్త్రాన్ని సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎడిస్టన్ వ్రాసిన "స్పేస్, టైం, అండ్ గ్రావిటేషన్" చదివినవారెవరూ నూతన విజ్ఞానశాస్త్ర సహాయంతో ఇదివరకు సిద్ధాంతీకరించబడిన భౌతిక వాదాన్ని సమర్థించలేరని బెర్ట్రాండ్ రసెల్ చెప్పే మాటలను గోపీచంద్ ఉదహరిస్తారు.

గోపీచంద్ గారు డాక్టర్ బ్రాడ్ చెప్పిన ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేస్తారు: మనస్సు నిర్మాణం భౌతికమేనని, కానీ పదార్థానికి లేని లక్షణాలు మనస్సుకు ఉన్నాయని అంటారు. మానసికశక్తి కలిగిన మానవుణ్ణి కూడా పదార్థంగా చూడటం సరికాదంటారు. పదార్థం అనాది

అయి, దాని పరిణామం లో మనసు వచ్చినట్లయితే అనాది పదార్థం లో మనస్సు అంతర్లీనంగా ఉన్నట్లే కదా? అలాంటప్పుడు పదార్థమే అనాది వస్తువని అనుకోవడం ఎలా? అంచేత ఈ రెండూ అనాది పదార్థాలు కావనీ మరొక పదార్థం యొక్క రెండు లక్షణాలు మాత్రమే పదార్థమే, మనసూ అనీ అనుకొనవలసివస్తుందంటారు. దాదాపు రస్సెల్ అభిప్రాయం కూడా ఇదే. రసెల్ పదార్థాన్నీ, మనస్సునీ, సమన్వయం జేసి చూడగల "న్యూట్రల్ మోనిజం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు: పరిపూర్ణత్వం పొందిన శాస్త్రంలో మనస్సు, పదార్థం అనే మాటలు మాయమయితే వాటి స్థానంలో సంఘటనలకు సంబంధించిన హేతువర్ధకమైన నియమాలు కనిపిస్తాయి" అని తన "ఏన్ అవుట్లైన్ ఆఫ్ ఫిలాసఫీ " అనే గ్రంథంలో అంటారు.

మనస్సుకు క్రియేటివ్ ఇంటెలిజెన్స్ ఉంది. మెమరీ ఉంది, భవిష్యత్తు లోకి చూడగలిగే శక్తి ఉంది. అయినా సత్యాన్ని తెలుసుకోవటానికి గానీ, పూర్తి స్వతంత్రతను సాధించటానికి గానీ మానసిక శక్తి చాలదని ఆధ్యాత్మిక వాదులంటారు. మనస్సు యొక్క సంకుచిత స్వభావాన్ని అరవిందులవారు "ది రిడిల్ ఆఫ్ ది వరల్డ్ " అనే తమ గ్రంథం లో ఈ విధంగా వర్ణించారు: “మనస్సుకి సత్యాన్ని తెలుసుకునే శక్తి లేదు. అది దాని శక్తినంతా ఉపయోగించుకుని చూసినా చివరకు నాకు తెలియదు, అవతల ఏదో ఉన్నట్లు కనిపిస్తుంది. అది సత్యం కావచ్చు, దానిని నేను ఊహించగలను కానీ తెలిసికోలేను. అది తెలుసుకోవడనికి వలను పడనిదో, నాకు తెలియనిదో అయి ఉండాలి, అని మాత్రమే చెప్పగలుగుతుంది." వారే మరోచోట "సత్యాన్ని గురించి ఆలోచించటం వల్ల కాక, మనస్స్వభావాన్ని మార్చుకోవటం వల్ల జ్ఞానాన్ని అందుకోగలము," అని వ్రాస్తారు. పరిణామం లో ప్రాణం, మనస్సు బహిర్గతమయినట్లు ఇప్పుడు అతీత మానసిక శక్తి బహిర్గతమవుతుంది. దాని చాయలు అపుడే మానవ మనః ప్రవృత్తిలో కనిపిస్తున్నాయని, ఈ శక్తిని సంపాదించి దానితో క్రింది అంతస్తులైన మనస్సుని, జీవితాన్ని, శరీరాన్ని మార్చుకోవాలని, సత్యం తెలుసుకోవడానికి గానీ, అభివృద్ధి చెందటానికి గానీ వేరు మార్గం లేదనీ అరవిందులవారు చెప్పటాన్ని గోపీచంద్ ఉదహరిస్తారు.

శ్రీ అరవిందులవారు చెప్పిన పరిణామంలో మరొకదశ ఆవిర్భవించ బోతున్నదని చెప్పడాన్ని నమ్ముతూనే అంతమాత్రంచేత తాను ఆధ్యాత్మికవాదాన్ని నమ్మినట్లు కాదని అంటారు గోపీచంద్. అరవిందులవారు చెప్పిన అతీత మానసిక ప్రవృత్తి లక్షణాలను తాను సమన్వయించు కోలేకపోయినా, వారు చెప్పిన సిద్ధాంతానికి ఆకర్షితు డనవుతున్నానంటారు. దానికి కారణం ఎవరిలోకాన్ని వారు సృష్టించుకుని మొత్తం లోకానికి ప్రతికూలంగా బ్రతుకుతున్నారు. మనం సాధించిన శక్తులని మనమే అదుపులో పెట్టుకోలేకపోతున్నాము. ఐన్స్టిన్ లాంటి మేధావి మానవకోటి ఆత్మహత్య చేసుకునే స్థితికి వచ్చిందంటున్నారు. ఎలెక్జీ కార్ల్ అంటారు,"ప్రస్తుత పరిస్థితులవల్ల కలిగిన మానసిక, నైతిక, భౌతిక, పతనాన్నుంచి మానవుణ్ణి వెలికితీయాలి ..... విషయవాంచలకు ఆశ్రయం ఇవ్వని సంస్కారం, అందం, మానవుల్ని బానిసలని చేసే యంత్రాంగాలతో సంబంధం లేని యంత్రాలు, పదార్థాన్ని దేవుడి స్థానంలో పెట్టి పూజించని సైన్స్- ఇవి మనకు ప్రస్తుతం అవసరం. ఇవి మానవుని తెలివితేటలను, శక్తిని, నైతికదృష్టిని వృద్ధిచేసి అతని పురోభివృద్ధికి సహాయం చేస్తవి. దీనికి తోడు మెదడు పెరుగుదల మానవుడికి ఆగిపోయిందని కూడా శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాబట్టి మానవుడు మరో శక్తిని తెచ్చుకోవాలి. బహుశా అదే అరవిందులవారు చెప్పిన అతీత మానసిక శక్తి అయి ఉండవచ్చని గోపీచంద్ అభిప్రాయపడుతున్నారు. ఈ శక్తితో ప్రపంచమంతా ఒకటిగా కనిపిస్తుంది. "ఈ లోకాల గొలుసు పదార్థం దగ్గర నుండి చైతన్యం దగ్గరకు తీసుకుపోయే నిచ్చెనగా కనిపిస్తుంది" అంటారు అరవిందులు.

నీషే నిర్వచించిన అతీత మానవునికి అరవిందులు ఊహించిన అతీత మానవునికి చాలా తేడా ఉందని గోపీచంద్ అంటారు. నీషే ను అరవిందులు ఈ విధంగా విమర్శిస్తారు. "దుఃఖాన్ని, సేవనీ, తృణీకరించే గుణాలను అతను అతీత మానవునికి అంటగట్టాడు. జడత్వాన్నీ, బాధలను అధిగమించి విముక్తి పొందిన మానవులకు అధిపతిగా ఉండే లక్షణాలను అతను అతీత మానవునికి ఆపాదించలేదు. ప్రకృతి పరిణామంలొ ఉన్న నీతి నియమాలను విస్మరించీతను పెద్ద తప్పు చెసాడు ..... రాబోయె వ్యక్తి తనకు తాను అధిపతి, ప్రపంచానికే అధిపతి", అన్నారు అరవిందులు.

గోపీచంద్ భౌతికవాదం, ఆధ్యాత్మికవాదాలలోని అసంపూర్ణతలను మన దృష్టికి తెస్తారు. అవి సాధించిన విజయాలను అభివర్ణిస్తారు. భౌతిక వాదం పదార్థాన్ని దాని శక్తిని శోధించి లోకానికి ఎంతో ఉపకారం చేసిందంటారు. ఆధ్యాత్మిక వాదం చైతన్యాన్ని, దాని వివిధ రూపాలను కనిపెట్టి లోకానికి అతి మధురమైన అనుభవాన్ని, అతి సుందరమైన అంతస్తులను అందించిందంటారు. ఈ రెండు సిద్ధాంతాల అసంపూర్ణతలను అరవిందుల వారే తన లైఫ్ డివైన్ లొ "ది టూ నెగేషన్స్" అంటారని గోపీచంద్ ఉదహరిస్తారు. ఒకదాన్ని "ది మెటీరియలిస్ట్ డినయల్" అని రెండవదాని “ది రెఫ్యూజల్ ఆఫ్ ది ఎసటిక్ " అని అన్నారు.ఈ రెంటి మధ్య ప్రకాశవంతమైన సమన్వయం సాధింపబడాలంటారు గోపీచంద్.

జెడ్. ఎన్. ఎం. జెరిల్ తన "ది పర్సనాలిటీ ఆఫ్ మాన్ " అనే గ్రంథం లో దివ్యదృష్టి, దివ్యజ్ఞానం ఉండటానికి వీలుందని నిరూపించడానికి ప్రయత్నించారు. విలియం జేంస్, ప్రొఫెసర్ రైస్, మెక్డొవెల్, ప్రొఫెసర్ గార్డెన్,

డబ్ల్యు ఆల్బర్ట్, సర్ ఆలివర్ లార్జ్, డాక్టర్ ఎలెక్షీ కార్ల్, డాక్టర్ గస్టాల్ స్టాంబర్గ్ ఇంద్రియాలకు అందని అనుభూతులకు జ్ఞానానికీ అవకాశం ఉందన్నారు. ఇవల్యూషన్ ఆఫ్ మోడరన్ సైకాలజీ "అనే తన గ్రంధంలో డాక్టర్ రిచర్డ్ ముల్లర్ ఈ అభిప్రాయమే వెలిబుచ్చారంటారు గోపీచంద్. ఆధ్యాత్మిక దశ లో ఈ శక్తులుంటాయని మన మహర్షులు, యోగులు చెప్పనే చెప్పారు. ఇవి మన మహర్షులు స్వానుభవంతో చెప్పారని నమ్మవచ్చని గోపీచంద్ అంటారు. ఈ కారణాల వల్ల తనను అరవిందులు నుడివిన అతీత మానసిక శక్తి, ప్రవృత్తి గాఢంగా ఆకర్షించాయని చెబుతారు. ఇంతకుముందు పరిణామం తెలియకుండా జరిగిందని, ఈ అతీత మానవ శక్తి వల్ల మనకు తెలిసి పరిణామం చెందుతుందని అరవిందులవారనడం గోపీచంద్ కి సంతోషం కలిగిస్తుంది. ఇందువల్ల ఆనందం, కాలం కలిసి రావడం (త్వరితగతిన జరగడం) స్వాగతించవలసిన విషయాలంటారు గోపీచంద్. అరవిందులవారు ఈ అతీత మానసిక శక్తిని సాధించడానికి ఒక నిర్దుష్టమైన పద్ధతి నియమం, టెక్నిక్ ఉందంటారు. అదే ఇంటెగ్రల్ యోగా సాధన. దీనివలన వారు నుడివిన సుప్రామెంటల్ కాన్షస్నెస్ సాధించడం జరుగుతుంది. సంకల్పం చేతనే పనులవుతాయంటారే మహర్షులు అది ఈ దశ. ఈ దశ లో నిత్యానందం కలుగుతుంది. గోపీచంద్ శ్రీ అరవిందులవారి తాత్విక మూలాలతో ఏకీభవిస్తారు. మరొక విషయం, తపస్సంటూ ముక్కు మూసుకుని ప్రపంచానికి దూరంగా తప్పుకునేవారని యొగులను నిరసించతం మనం చూస్తున్నదే. ఆధ్యాత్మికవాదులనేదేమిటంటే మహాయోగులు లోకకళ్యాణం కోసం ఉపయొగించే సాధనాలు ధ్యానం, తపస్సు. వారి ఆధ్యాత్మికభావ తరంగాలు లోకం మీద ప్రభావం చూపుతాయని. భారతదేశానికి స్వాతంత్ర్యం అరవిందులవారి ఆధ్యాత్మికశక్తే కారణమని, డంకర్క్ తర్వాత రెండవప్రపంచసంగ్రామం నడకను మార్చారని అరవిందాశ్రమం వారు ప్రచురించిన ఒక పుస్తకం లో పేర్కొన్నారు. అది చదివితే నవ్వు రాలేదు, ఆశ్చర్యం వేసిందని గోపీచంద్ అంటారు. విజనరీస్ ద్వారా ప్రపంచానికి ఎంతో మేలు కలిగిందని అంటారు.

తన 'సైన్స్ అండ్ పర్సనాలిటీ ' అనే గ్రంధంలో డాక్టర్ విలియం బ్రౌన్ మరణానంతరం మనస్సు విడిగా ఉండటానికి వీలున్నదనే నిర్ణయానికి వచ్చారని గోపీచంద్ అంటారు. శరీరంతో ఉన్న మనస్సు శరీరంతో లేని మనస్సుతో ఎంతవరకు సంబంధం పెట్టుకోగలదో ఆ గ్రంధంలో చర్చిస్తారు డాక్టర్ బ్రౌన్. ప్రొఫెసర్ యాడింగ్టన్ వ్రాసిన నేచర్ ఆఫ్ ది ఫిజికల్ వర్ల్డ్ అనే గ్రంధంలో "నేటి శాస్త్ర సిద్ధాంతాన్ని బట్టి సర్వవ్యాప్తమైన మనసు ఒకటి ఉందని అనుకోడానికి వీలుంది" అంటారు.

ఆధ్యాత్మికవాద భౌతికవాద సమన్వయానికి ప్రశంసార్హమైన ప్రయత్నం ఈ పుస్తకంలో ఆదినుండి చేస్తారు గోపీచంద్. ఈనాడు శాస్త్రవేత్తలు చైతన్యాన్ని దాని వైద్యాలను నిరసించే భౌతికవాదంతో తృప్తి పడక దాని పొలిమేరలు దాటి ఆధ్యాత్మికవాదంలోకి దృష్టి సారిస్తున్నారు. పదార్థాన్ని, దాని వివిధ రూపాలను నిరసించే ఆధ్యాత్మికవాదంతో నేటి ప్రముఖ తత్వవేత్తలు తమ అసంతృప్తి ప్రకటిస్తున్నారు. శ్రీ అరవిందులు తమ ' Life Divine ' లో ఈ భౌతికపదార్థం ఏహ్యమైనదీ, నిరసింపదగినదీ అయితే భగవంతుడికి అది ఎలా వాసయోగ్యమయింది......మరి అది బ్రహ్మపదార్థమేగా?" కాబట్టి పదార్థం చైతన్యం ఒకటే అన్నారు.

గోపీచంద్ గారు నిర్ద్వంద్వంగా ఇలా అంటారు:" మానవుని పరిణామాన్ని గురించి, ఈ పరిణామంలో వివిధ దశలకు సంబంధించిన శక్తులను గురించీ ఆధ్యాత్మికవాదులు చెప్పే ముఖ్యసూత్రాలను అంగీకరిస్తున్నాను. ఎప్పటికో ఒకప్పటికి శరీరం లేకుండా చైతన్యం ఉండే అవకాశం ఉండవచ్చని అనుకుంటున్నాను. ఇదేవిధంగా ఈ బాహ్యప్రపంచం, పదార్థ విజ్ఞాన శాస్త్రం ప్రోగుజేసిన జ్ఞానం నిజమే అనుకుంటున్నాను. ఆధ్యాత్మికవిలువలు అంగీకరించటానికి భౌతిక విలువలను గానీ, భౌతికవిలువలని అంగీకరించటానికి ఆధ్యాత్మిక విలువలను కానీ నిరసించవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. ఏ వేదాంతి అయినా ఈ భౌతిక సుఖాలు తుచ్ఛం అంటే నేను అలానే ఏ ఆధ్యాత్మికవాదైనా ఆధ్యాత్మికవిలువలు బూర్జువా నాగరికత లక్షణాలంటే నేనంగీకరించను. ఇవన్నీ నిజమే. ఇవన్నీ అవసరమే "అంటూనే నేనిప్పటికీ భౌతికవాదినేనంటారు గోపీచంద్. ఆయన అభిప్రాయంలో గొప్ప సంఘసేవకులందరూ గొప్ప జ్ఞానపరులే. బుద్ధుడు, వివేకానందులు, గాంధీ మహాత్ములు మొదలగువారు. ఉన్నతమైన జీవితాదర్శం కలిగి ధ్యానం ద్వారా ప్రేరణలను ఎనర్జైజింగ్ ఫోర్సెస్ గా తీర్చి దిద్దుకోవచ్చునంటారు గోపీచంద్.

అతీత చైతన్య స్థితిలో సమాధిగతుడై మరలా బయటి ప్రపంచంలోకి వచ్చిన మానవుడు ఒక మహర్షిలా, ఒక ప్రవక్తగా, ఒక జ్ఞానిగా వస్తాడు. అతని స్వభావం మారుతుంది. అతని జీవితం మారుతుంది. సెయింట్ టెర్రిజీ, "ఈ సమాధ్యవస్థలో పొందే ఆనందం వర్ణింపనలవిగా ఉంటుంది. శరీరం పొందే ఆరోగ్యం, శాంతికూడా ఇంత అద్భుతంగానూ ఉంటుంది" అంటారు.

ఈ సమాధ్యవస్థ రెండు రకాలు.

1. సవికల్ప సమాధి, 2. నిర్వికల్పసమాధి

సవికల్పసమాధిలో మనం కోరిన గుణం అనుభవంలోకి వస్తుంది. అనుభవించేదీ, అనుభవింపబడేదీ రెండూ వేరుగానే ఉంటాయి. ఆ వ్యక్తికి భౌతిక ప్రపంచ స్పృహ ఉండదు. కానీ ఆనందం గమనం లోనె ఉంటుంది. అతని మనస్సు భౌతిక ప్రపంచం నుండి లాగివేయబడుతుంది. ఈ స్థితిలో

భక్తుడు తను కోరిన ఇష్టదేవతతో ప్రేమతో కలిసిపోయి స్థిరసంబంధం పెట్టుకుని ఉంటాడు. నిర్వికల్పసమాధి అంతకన్నా పైమెట్టు. ఇందులో భక్తుడు తాను కోరిన దాంతో ఏకత్వం పొందుతాడు. తెలుసుకునే వాడు, తెలుసుకోబడేదీ, తెలివీ అన్నీ ఒకటే అవుతవి. ఈ మూడూ బ్రహ్మం యొక్క మూడు రూపాలుగా దర్శనమిస్తవి. నేను, నా తండ్రి ఒక్కడే అని జీసస్ అంటారే ఆ స్థితి. అదే అహం బ్రహ్మాస్మి. ఈ స్థితిలో భక్తునికి భౌతికప్రపంచస్పృహ కాదు, తన స్పృహ తనకే ఉండదు. అతను తన లో లోపల చైతన్యంతో ఒకడై ఉంటాడు. అతని అంతర్గత జీవితం మారుతుంది. మొత్తం సృష్టితో ఏకత్వం పొందుతాడు. మిగిలేది ఒక్క మాటలో చెప్పాలంటే ఆత్మ ఒక్కటే. మన మహాయోగులు చెప్పేదేమిటంటే నిర్వికల్ప సమాధి స్థితి సాధించినవారికి ఉచ్చ్వాస నిశ్వాసాలతో పని లేదని.

గోపీచంద్ గారి అభిప్రాయంలో అరవిందుల వారు పాత సిద్ధాంతాలను నిర్మూలించలేదు.అన్ని పాత సిద్ధాంత అవసరాలను నిర్వచించి, వాటిని సమన్వయ పరచి, ఆ సమన్వయంద్వారా ఒక పూర్ణ సిద్ధాంతాన్ని సృష్టించారు. నూతన దృష్టిని కలిగించారు. ద్వంద్వాలు, వైరుధ్యాలు తొలగింపబడ్డాయి. సమ్యక్దృష్టిని అలవరచుకొనవలసిన ఆవశ్యకతను వారి సిద్ధాంతం నొక్కి చెబుతుంది, ఇంటెగ్రెల్ యోగా సాధన ద్వారా.

గోపీచంద్ గొప్ప మేధావి. పండితుడు. తాత్వికుడు. సత్యాన్వేషి. నిరంతర చింతనాశీలి. గొప్ప రచయిత. బహుగ్రంధ రచయిత. అన్నిటినీ మించి, అన్ని భావపవనాల్నీ ఆహ్వానించి వివేచనతో తాను నమ్మిన సిద్ధాంతాన్ని అవసరమయితే సంస్కరించుకోగలిగిన గొప్ప సంస్కారం కల వ్యక్తి. నిష్పక్షపాత వైఖరి కలిగిన వ్యక్తి. తాను నమ్మిన సిద్ధాంతానికి బందీ కాకుండా ఉండగలగటం చాలా గొప్ప గుణం. అది గోపీచంద్ గారికుంది. ఎందరో మేధావుల, తత్వవేత్తల ఆలోచనా రీతులను ఆకళింపు చేసికొని, ఆ విజ్ఞానాన్ని జీవితాన్ని గురించి, ప్రపంచాన్ని గురించి, సృష్టిని గురించి తనదైన అవగాహనతో మేళవించి వ్రాయబడిన పుస్తకం "పోస్టు చెయ్యని ఉత్తరాలు. లేఖల రూపంలో ఉండటంతో అక్కడక్కడా రిపిటీషన్ ఉన్నా అది పెద్ద విషయమేమీ కాదు. ఆమూలాగ్రం ఆకట్టుకుని థాట్ ప్రొవోకింగ్ గా, ఎన్లైటెనింగ్ గా ఉండే మంచి పుస్తకం. ఇది చదివిన తర్వాత గోపీచంద్ గారి మరొక పుస్తకం చదవాలనే తహతహ కలుగుతుంది.ఇది రచయితగా, తాత్వికునిగా, ఒక మంచి మనిషిగా ఆయన గొప్పదనం వల్ల. వారు జీవించినది కేవలం 52 సంవత్సరాలు (1910-1962). ఈ కొద్ది జీవితకాలంలో ఎంత విస్తృతంగా చదివారు, ఎంతలోతుగా ఆలోచించారు, ఎంత నిశితంగా విశ్లేషించారు, ఎంతటి నిరంతర సత్యాన్వేషణ గావించారు, ఎంత బాహుళ్యంగా రచనలు జేసారు! అన్నిటినీ మించి ఆయన ప్రశంసార్హమైన సుగుణం, గొప్పదనం గురించి ప్రత్యేకంగా పేర్కొనాలి. విశ్లేషణ లో ఒక విషయాన్ని వివిధ కోణాలనుండి సాకల్యంగా పరిశీలించటం ఉంటుంది. సమస్యను సమగ్రంగా గుర్తించటం ఉంటుంది. దీనికి తోడు ఆ విషయాన్ని ఆవరించుకుని ఉన్న అనేకానేక విరుద్ధమైన స్వభావం కల వాస్తవాలతో తాత్విక స్థాయిలో సమన్వయం చేయగల నేర్పు, సమ్యక్దృష్టి, నిర్మాణాత్మక తత్వం గోపీచంద్ గారిలో చూస్తాము.

వారి శతజయంతి సంవత్సరంలో ఈ సమీక్షను వారి దివ్యస్మృతికి పూదండగా సమర్పించడంలో నాకెంతో ఆనందం ఉంది.


This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

# HOMAGE



Birth: 20th January,1957

Death: 29th April, 2011

# ARJUN REDDY DYAPA

నజాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయః!
అజో నిత్యః శాశ్వతో యం పురాణో
న హన్యతే హాన్యమేనే శరీరే !

ఆత్మకు చావు పుట్టుకలు లేవు. ఇది జన్మ లేనిది, నిత్యము,
శాశ్వతము, పురాతనము, శరీరం చంపబడినను ఇది చావదు.
॥ భగవద్గీత ॥

For paying homage and tributes to our beloved
**Sri Arjun Reddy Dyapa,** a condolence meeting will be held
at **Royal Albert's Palace 1050 King Georges Post Road, Fords, NJ 08863**
on **May 14th, 2011 ( Saturday) 11.00 AM to 4.00 PM**

**Families are Invited**

**A Trust in the name of Sri Arjun Dyapa is being formed and pledges can be made. Call 919 539 8721 for details**

**Lunch & Drinks served**

***For more information please contact:***

**732 766 8635, 917 676 1811, 732 794 0475, 732 331 0371**
**732 501 4577, 908 962 6608, 732 207 6955, 732 429 4855**

Register here to attend **http://arjundyapa.net/Register.htm**

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ
Chairperson, JFK Memorial Hospital, Edison, NJ
Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses.

***Dedicated & Experienced Associates well versed in several languages***

**Dr. LOVELY MATHEW**

**DR. AMBREEN SAMAD**

**DR. SANJAY DESHPANDE**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

New Brunswick: RWJH and St. Peter's University Hospital

Edison: John F. Kennedy Medical Center

Somerset: Somerset Medical Center

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

230 Route 18 North
East Brunswick, NJ 08816
(732) 545-6005

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

.

# మాతృదేవోభవ

**- చింతపల్లి గిరిజాశంకర్, Temple, TX**

అనగనగా విశాఖపట్టణం లో ఒక అమ్మ. ఆ అమ్మపేరు అప్పలమ్మ. ఆమెకి ఆరు ఏళ్ళ అమ్మాయి. గారాబంగా రాణీ లాగా పెంచుకుందామని "రాణీ" అని పేరు పెట్టుకున్నది. తండ్రి రాణీ పుట్టిన కొన్ని నెలలకే చనిపోయాడు. అప్పట్నించీ అప్పలమ్మ అమ్మాయిని గారాబంగా రాణీ లాగ పెంచుతున్నది. రాణీ బడిలో బాగానే చదువు కుంటున్నది. మంచి మార్కులు వస్తున్నాయి.

ఒకరోజు రాణీకి జ్వరమొచ్చింది. కషాయాలు అవీ యిచ్చింది అమ్మ. తగ్గలేదు. ఆమందు ఈమాకూ మంత్రాలూ, దిష్టి అన్నీ అయినాయి. వారమైంది. జ్వరం తగ్గలేదు. పెద్దాసుపత్రికి తీసుకెళ్ళితే టైఫాయిడ్ అని చేర్చుకున్నారు. మొత్తం పదిహేనురోజులయింది. రాణీ బాగా చిక్కిపోయింది. వాళ్ళమ్మ రోజు పనిలోకి వెళ్ళి, పూర్తి చేసుకుని, ముప్పూటలా ఆస్పత్రికి వచ్చి రాణికి అన్నంపెట్టి అక్కడే పడుకునేది. చిక్కి శల్యమై పోయింది. నడచి కొండెక్కుతానని సింహాచలం దేవుడికి మొక్కుకుంది. అమ్మాయికి దైవ దర్శనం చేయిస్తానని దణ్ణం పెట్టు కుంది.

విడుదల అయిన తర్వాత కొంచెం కొంచెం కోలుకుంది రాణి. మళ్ళీ బలం వస్తోంది. అప్పలమ్మ ఇంకా ఎక్కువ ఇళ్ళలో పని చేస్తున్నది. డబ్బులు ఎక్కువ సంపాదించడానికి, సింహాచలం వెళ్ళి మొక్కు చెల్లించుకోడానికి. సరే ఒక రోజు బయలుదేరారు కొండకి. సగం దూరం వెళ్ళే సరికి ఆపేశారు ఆంధ్ర వుద్యమంట. రైళ్ళు, బస్సులు, అన్నీ బంద్. సగంలో దించేశారు. అప్పలమ్మ కి వెనక్కి వెళ్ళడానికి భయం. ఇంతలో ఆటో రిక్షా వాడొచ్చాడు సింహాచలం తీసుకెళ్తానని. మొక్కుకి తల యొగ్గి అప్పలమ్మ ఆటో లో రాణిని తీసుకొని సింహాచలం వెళ్ళింది. చేతిలో వున్న డబ్బు చాలావరకు అయిపోయింది. అలాగే నడుచుకుంటూ కొండెక్కింది.

మధ్యలో రాణీ నడవకపోతే అప్పలమ్మ ఎత్తుకిని తీసికెళ్ళింది. తీరా పైకి వెళ్ళే సరికి ఎవరో మత్రిగారొచ్చారంటూ "ఈయ్యాల పబ్లిక్ కి దర్శనం లేదన్నారు". అప్పలమ్మకి ఏడుపొచ్చింది. ఏం చెయ్యాలీ. డబ్బులన్నీ అయిపోయినయి. పిల్లదాని మొక్కు తీరలేదు. దైవ దర్శనం కాలేదు. ఏడుపొచ్చింది. ఏడుస్తూనే తిరుగు మొహం కట్టింది. రాణీకి ఆకలేసింది. చేతిలో వున్న కాసిని డబ్బులు పెట్టి పక్కన ఏదో కొట్లో రెండు ముద్దలు కొన్నది. "మరి నీకూ" అన్నది రాణి. "నాకాకల్లేదు తల్లీ, నువ్వు తిను" అని అమ్మాయికి పెట్టి, అక్కడ జలపాతాల్లో నీళ్ళు తాగారిద్దరూ. ఇద్దరు అలిసిపోయారు. అప్పలమ్మ అక్కడ మర్రిచెట్టు నీడన కూర్చొని బావురుమని ఏడ్చింది. "నీకు దైవదర్శనం కాలేదు తల్లీ" అని అలాగే మైకం వచ్చి నిద్రపోయింది. నిద్ర లేచేటప్పటికి రాణి అప్పలమ్మ కాళ్ళు వత్తుతూ కనపడింది. రాణి నవ్వు మొహంతో "అమ్మా నాకు దైవ దర్శన అయింది. ఇదిగో" అని అప్పలమ్మ కాళ్ళు చూపించి మా పంతులు చెప్పారమ్మా అందరిలోకి గొప్ప దైవం అమ్మ అని".


## VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM

BUSINESS* EXECUTIVE *PROFESSIONAL *PERSONAL

826 Inman Ave, Edison, NJ 08820
Phone:(732)396-4860, (732) 460-1335 Fax:(732)396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
Website: www.nmfn.com/thogaviswam

Our Financial Services Team is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients(Personal, Business, and Employer) quality Professional, Financial, Investment and Insurance Services. We are associated with the NORTH WESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS
*Life Insurance
*Insured Savings/Investment Plans
*Disability Income Plan
*Estate/Second-to-die Plan
*Health Insurance Plan
*Long Term Care Plan
*Visitor's Medical Insurance

INVESTMENT PRODUCTS
*Stocks, Bonds, Mutual Funds
*CDs, Money Market Funds
Zero Coupon Bonds

RETIREMENT PLANS
*IRA, SEP IRA, ROTH IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401 (k) Plan

*Funding Options
Securities & CDs

ANNUITIES
*Fixed & Variable
Annuities



**Hindu American Temple And Cultural Center**

# Sri Siva Krishna Balaji Temple

31 Wooleytown Rd, Morganville, NJ 07751 Ph: 732-972-5552

HATCC encourages the community to join children at the outstanding <u>TELUGU BADI</u> program at temple premises.

Telugu weekly classes (upstairs) Sundays 10am to 11am

Contact: Venugopala Krishna oruganti@yahoo.com 732-616-5949, Prabha Puranam, prabhapuranam@yahoo.com, 732-332-0083, Raghu Gotur 732-970-1442.

---

HATCC invites our Children and Grand Children to be proud sponsors of our New Temple.

Sponsor one square foot in the names of your children and have their name engraved on our new temple walls.

We are building this new temple to create a place where children can grow up embracing the Hindu culture and traditions. Help the community and support by making your children part of our Temple.

Child's name as you wants it to appear ______________________________

***One Square Foot Sponsorship: $501 (per child)***

Parent Name: ______________________ Phone: ___________ Email: _____________
Address: ____________________________________________________________

Enter one of the payment options: [ ] check [ ] Credit Card [ ] Online payment on web at www.hatcc.org
Check Number:___________________________ / Credit Card type: [ ] Amex [ ] Visa [ ] Master
Credit Card Number: _____________________________ Expiration Date: _______ (MM/YY)
Check payable to **HATCC.** Mail Check and form to **HATCC, 31 Wooleytown Road, Morganville, NJ 07751**
For more details: Contact Temple: 732-972-5552, Dr. Lakshmi Nandiwada 908-216-6501, Nandu Balija: 732-668-9871

**Visit www.hatcc.org for details and check several other community services provided by the temple.**
**With best compliments from Dr. Lakshmi Nandiwada and Dr. Prem Nandiwada.**

# For the if in life®



Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance

Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance



**George Joseph**
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378

**MetLife®**

**One Blue Hill Plaza, 2nd Floor**
**P.O Box 1666, Pearl River, NY 10965**
**www.joseph.metlife.com**

**Tel. : 845-620-3115**
**Cell. : 845-323-3666**

Get a Quote FREE

Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# మరోప్రపంచపు మహాప్రభంజనం శ్రీరంగం శ్రీనివాసరావు ( 1910- 1983)

- డా. కల్లూరి శ్యామల

ఆధునికాంధ్ర కవిత్వంలో శ్రీ శ్రీ కొక మహత్తరమైన స్థానం వుంది. ఏ నాగరికతలో చూసినా ఎందరో కవులు తాము కలలుగన్న ఆదర్శ సమాజాన్ని భూతలంమీద వ్యవస్థాపితంచెయ్యాలని ఊహాలలో తేలియాడటాన్ని మనం చూస్తాము. ఈ కలలు వారివారి అస్థిత్వంలో ఒక భాగం. వారు పెంపొందించుకున్న మానవతావాదం, వారు నమ్మిన రాజకీయసిద్ధాంతాలు, వారి వ్యక్తిగతమైన నమ్మకాలు, ఆదర్శాలు ఇవన్నీ ఈ కలలకి ఒక ఆకారాన్ని ఇచ్చి వారి కవిత్వానికి ఆధారభూతమవుతాయి. ఈ ఊహలకి కావలసిన సాహిత్య సంగీత విలువల పట్ల వారికున్న అచంచలమైన విశ్వాసం వారికి ఉత్సాహాన్నీ కవితానుభూతినీ అందజేస్తుంది. శ్రీశ్రీ అని ప్రేమతో గౌరవంతో మనం పిల్చుకున్న శ్రీరంగం శ్రీనివాసరావు తన వంతుగా ఒక క్రొత్త సమాజానికి నాంది పలకాలని ఇరవైయవ శతాబ్దంలో కలలుగన్నాడు. ఈ సమాజానికి మూలాధారం ముఖ్యంగా సమసమాజమనే ప్రాతిపదికమీద నిర్భరమైవుంది. శ్రీశ్రీ జననం 1910 ఏప్రిల్ 30న విశాఖపట్టణంలో జరిగింది. మార్క్సిజం అనే రాజకీయ సిద్ధాంతం వుందని తెలియని రోజులలో భారతదేశంలో స్వాతంత్రపోరాటం గాంధీ నేతృత్వంలో పూర్తిగా నిమగ్నమైన రోజులలో శ్రీశ్రీ పెరిగి పెద్దవాడయ్యాడు. కవిత్వమే జీవితంగా కలలు కంటూ విశాఖబీచిలో కొంపెల్ల జనార్ధనరావుతో తిరుగుతూ కవిత్వానికనుగుణమైన కవితా వస్తువు కోసం అన్వేషించేవాడినని శ్రీశ్రీ చెప్పుకున్నాడు. ఈ అన్వేషణ అతనిని ప్రాచ్య, పాశ్చాత్య దేశాల సాహిత్య రాజకీయ మూలాలలోకి నడిపించింది. ఎంతో జ్ఞానాన్ని, చింతనాశక్తిని సంపాదించాడు. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలమధ్యకాలమైన హంగ్రీ థర్టీస్ అని ప్రపంచవ్యాప్తంగా పరిగణించబడిన అకాల సమయంలో కవిత్వాన్ని రాశాడు. 1950 లో మొదటిసారి శ్రీశ్రీ మహాప్రస్థానం మచిలీపట్టణంలోను తర్వాత విశాలాంధ్ర వారిచే అనేకసార్లు దాదాపు ముప్ఫయిసార్లు ప్రచురించబడింది. చివరికి గూటాల క్రిష్ణమూర్తిగారి ఆధ్వర్యంలో శ్రీశ్రీ సొంత గొంతుకతో ఆడియో సిడి గా వెలువడటమేకాక శ్రీశ్రీ స్వంత దస్తూరితో పుస్తకంగాను 1980లో వెలువడింది. దీనికి ఎన్నో మార్పులు చేర్పులతో సినిమా పాటలు జయభేరి, ఆకలిరాజ్యం వంటివి వాటిల్లో పాటలుగావెలువడ్డాయి. అయితే భారత స్వాతంత్ర సంగ్రామం ఈ అంతర్జాతీయ మహత్వపూర్ణ రాజకీయ సాహిత్య సంఘటనలమధ్య ఎక్కడో తప్పిపోయింది. అల్లా అని శ్రీశ్రీ వ్యక్తి స్వాతంత్రానికి వ్యతిరేకుడని చెప్పడానికి లేదు గాని భారత దేశ స్వాతంత్రం అహింసాయుతమైన గాంధీ సిద్ధాంతాలు వీరి సామ్యవాదసిద్ధాంతాలతో ఏకీభవించకపోవడం కారణం కావచ్చును.

ఇంతటి పేరు ప్రఖ్యాతులు జీవించివుండగానే సంపాదించుకున్న కవి, ప్రజాకవిగా గుర్తింపునొంది సామాన్యజనుల హృదయాలలో రాజ్యమేలిన కవి, ఇటీవల శ్రీశ్రీ శతజయంత్యుత్సవాలు జరుపుకున్న అభిమానులు వెలువరించిన వ్యాసాలు, కవితలు వీటన్నిటిమధ్య శ్రీశ్రీ కవిత్వాన్ని చారిత్రక దృక్పధంతో అవగాహన చేసుకోవటం ఎంతో అవసరం. కవికీ మనకీ మధ్య ఒక నిర్దిష్టమైన దూరం ఉంటేనే గాని ఈఅవగాహన సాధ్యంకాదు. దానికోసం చలం శ్రీశ్రీ మహాప్రస్థానానికి మొదటిమాట రాసి యోగ్యతాపత్రం అని తాఖీదునిచ్చిన పీఠిక యొక్క విశ్లేషణాచట్రంలో శ్రీశ్రీ కవిత్వాన్ని విశ్లేషిస్తే కొంత ప్రయోజనం వుంటుందనిపించింది. శ్రీశ్రీకి సమకాలీకుడు. శ్రీశ్రీకి భిన్నమైన తిరుగుబాటుతనాన్ని ప్రదర్శించినకవి రచయిత విమర్శకుడు, దార్శనికుడుకూడా చలం.

మొట్టమొదటగా తన మహాప్రస్థానానికి పీఠికరాయమని చలాన్ని అడిగినప్పుడు శ్రీశ్రీ కవిత్వాన్ని తూచే కొలమానాలు తనదగ్గర లేవన్నాడు చలం. తూచవద్దు, అనుభవించి పలవరించమన్నాడు శ్రీశ్రీ. అనుభవించి పలవరిస్తున్నానంటునే చలం కొన్ని అద్భుత విషయాలని శ్రీశ్రీ కవిత్వాన్ని గురించి చెప్పాడు. ఏ కవిత్వాన్నయినా అనుభవంలోకి తెచ్చుకుంటేనేగానీ కవిత్వానుభూతి కలగదనేది నిజమైనా, మనం అనుభవించిన దానిని నలుగురిమధ్యా ప్రస్తావించాలంటే దానిని వెలిబుచ్చాలంటే కొన్ని తూకపురాళ్ళు అవసరం. ఏ తూకపురాళ్ళు నాటికీ నేటికీ

శ్రీశ్రీ కవిత్వాన్ని మనమధ్య నిలబెట్టాయో ఆతూకపురాళ్ళు ఏమిటి అనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం ఇది.

శ్రీశ్రీ కవిత్వం అతను నమ్మిన రాజకీయ సిద్ధాంతాలమీద ఆధారపడివుంది. మార్క్సిజం రాజకీయ సిద్ధాంతమనేది ఒకటుందని మహాప్రస్థానం రాసినరోజులలో తనకి తెలియదని తన శ్రీశ్రీ చెప్పుకున్నాడు. అయితే అప్పటికే అతనికి సామాజిక స్పృహ వుంది. ఆంగ్ల కవులైన ఆడెన్, స్పెండర్, డెలాన్ థామస్ లాంటి ఉద్దండుల రచనలని చదవటమేకాక ఇండియన్ ప్రోగ్రెసివ్ రైటర్స్ మానిఫెస్టో గూడా చదివాడు. శ్రీశ్రీ కవిత్వంలో మనంచూసే అధునికత ఈ ప్రభావాల వలన వచ్చింది. శ్రీశ్రీ తర్వాత వచ్చిన ప్రతి ఆధునిక ఉద్యమానికీ శ్రీశ్రీ ఆద్యుడవడానికి కూడా ఇదేకారణం. సామాజిక స్పృహతోపాటు సామాజిక నిజాలతోకూడా ఈసమయంలో అంటే మహాప్రస్థానం వెలువడటానికి ముందే శ్రీశ్రీకి పరిచయముంది. హంగ్రీ థర్టీస్ లో మొదటిప్రపంచ యుద్ధంతర్వాత ప్రపంచంలో విస్తరించిన ఆర్థిక మాంద్యాన్ని గురించి చదువుతూ ఆలోచిస్తూ ఇరవైఏళ్ళ పాటు రాసిన కవితల్ని 1950 లో మొదటిసారి ప్రచురించాడు మిత్రుడైన నళినీ కుమార్ సహాయ సహకారాలతో. దీని ప్రచురణతో పాత ప్రపంచపు దుమ్మూ, ధూళీ కొట్టుకుపోయాయని చలం అందుకే అంటాడు. ఒకరకమైన సాంప్రదాయ బద్ధమైన, ఆలోచనాశైలికీ, జీవనశైలికీ అలవాటు పడిన సమాజానికి శ్రీశ్రీ కవిత్వం ఒక షాక్ ట్రీట్మెంట్ లా పని చేసింది. అందులో భావగాంభీర్యం వుంది, శబ్ద పటాటోపం వుంది, తిరుగుబాటు సిద్ధాంతాలున్నాయి, అప్పటివరకూ అనన్య సామాన్యమైన సాహితీ విలువలున్నాయి. మహాప్రస్థానం వెలువడిన క్రొత్తలో అరుదైన నిజాయితీ వుంది. నెత్తురూ, చమటా కలిపి తయారు చేసిన కొత్త టానిక్ అని వర్ణిస్తాడు చలం. ఇందులో మనంచూస్తాం వాహనాలన్నీ తరగబడతాయి - 'యముని మహిషపు లోహఘంటలు మబ్బు చాటున ఖణేలుమన్నాయి, కనకదుర్గా చండసింహం జూలుదులిపి ఆవులించింది'. నరకలోకపు జాగిలాలు, ఉదయసూర్యుని సప్త హయాలు, ఇంద్రదేవుని మదపుటేనుగు, ఈశ్వరుని నందికేశుడు ఆదిసూకర వేదవేద్యుడు తదాది వాహనాలు అప్పటిదాకా దేముళ్ళని మోసినశక్తులు తిరగబడి క్రొత్త సృష్టికి నాంది పలుకుతున్నాయి అంటాడు. అల్లాగే మరోచోట ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులారా చావండి నెత్తురుమండే శక్తులు నిండే సైనికులారా రారండి. హరహర హరహర హరోంహరా అని కదలండి అని మనుష్యులని శాసిస్తున్నాడు. ఎర్రబావుటా నిగనిగలు కనిపిస్తున్నాయి పదపదమని తొందర పెడతాడు. పాతదంతా కొట్టుకోపోతుంటే క్రొత్త సమాజానికి పునాదులు ఎర్రబావుటానిగనిగలమధ్య చేస్తున్నకవికీ మార్క్సిజంగురించి తెలియదంటే ఆశ్చర్యమనిపించకమానదు. అణచివేయబడిన ప్రజల గురించి శ్రీశ్రీ ఎన్నోరకాలుగా ఎన్నోరకాలైన పదచిత్రాలతో హృదయవిదారకంగా చిత్రించాడు. ఈ బడుగుప్రజలు నిమ్నకులాలు జాతులుకాక. నిమ్న వర్గాల గురించి అవడం ఇతని ప్రత్యేకత. ఛలం ఎంత నిర్మొహమాటంగా కులతత్వాలను గర్హించాడో శ్రీశ్రీ అంతే ఖచ్చితంగా వర్గ విభేధాలని నిరసించాడు.

మార్క్సిజం ఒకరాజకీయ పునాది అయితే వీటినిమించిన మానవత్వపు విలువలు శ్రీశ్రీ కవిత్వంలో కనిపిస్తాయి. దారిప్రక్కన దిక్కులేకపడివున్న ముసలి అవ్వకోసం పరితపించటం చూస్తాం. కూటి కోసం కూలికోసం నగరంలో జీవనాధారాన్ని వెతుక్కునే ప్రయత్నంలో కళేబరంగా మిగిలిన బాటసారి కన్నీరు కార్చటంచూస్తాం. "పతితులార! భ్రష్టులార! బాధాసర్పద్రష్టులార! ఏడవకండేడవకండి! వస్తున్నాయొస్తున్నాయొస్తున్నాయి! జగన్నాధ రధ చక్రాలు!" అని ఆశ్వాసంకలిగిస్తాడు. ధైర్యం చెపుతాడు. రాజకీయ సిద్ధాంతాలకోసం సాహిత్య విలువలని ఎక్కడా క్షీణపరచలేదు. అందుకే ఆనాడు ప్రపంచ రంగస్థలంమీద అనేకదేశాలలో పైకిలేచిన రాజకీయ సౌధాలు నేడు కూలిపోయినా శ్రీశ్రీ నిర్మించిన సాహిత్యసౌధాలు సుస్థిరంగా నిలచివున్నాయి. తాను వద్దనుకుని తిరస్కరించిన పౌరాణిక ప్రపంచంనుంచి మేరు పర్వతాలనీ, త్రేతాగ్నులనీ, శివసముద్రాలనీ నిద్రలేపి తనకవిత్వానికి ప్రేరణలుగా ఉపయోగించుకున్నాడు. పురాణ సాహిత్యంలోనుంచి పదచిత్రాలను వాడుకున్నాడు. వాడుక భాషోద్యమం విస్తరిల్లుతున్న ప్రపంచంలో సంస్కృత భాషనుంచి పదాలని నిరాటకంగా ఉపయోగించుకున్నాడు. భాషలో భావంలో గాంభీర్యం పదచిత్రణలలో ఔచిత్యం ఇవన్నీ శ్రీశ్రీ తాను నమ్మిన సాహిత్య విలువలనుంచే సృష్టించుకున్నాడు. అప్ప్లైడ్ సైన్స్

అప్లైడ్ మాథ్స్ లాగా అప్లైడ్ కవిత కూడా వుంటుందని అది శుద్ధ కవిత్వంకంటే భిన్నమైనదని అని ఒకచోట చెపుతాడు. శుద్ధ కవిత్వాన్ని అన్వేషించగల చేవ వుంటేనే కానీ మనిషి ఏకవిత్వాన్నీ రాయలేడని ఈ స్పృహ ఉండంటం అవసరం అని చెపుతాడు తాను రాసిన ఒక సాహిత్య వ్యాసంలో.

తర్వాత చెప్పుకోదగిన అంశం శ్రీశ్రీ కవిగా తనని తాను అన్వేషించుకున్న విధానం. కొంపెల్ల జనార్ధన రావు కోసం రాసిన కవితలో కవులకి సమాజమిచ్చిన స్థానంగురించి శ్రీశ్రీ పడిన వేదన, కవులు తమను తాము ఎంత బాధపెట్టుకున్నారో చెపుకున్నప్పుడు "అనాదరణతో అలక్షంతో చూసి ఒకణ్ణి చేసి వేధించారని బాధించారని వెక్కివెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావా నేస్తం" అని అడిగింది అతని లాంటి ప్రతికవిని గురించీ అనిపించక మానదు. "సాహిత్యమే సమస్తమూ అనుకుని అకలీ నిద్రాలేక ఎక్కడ ఉన్నామో ఎక్కడకుపోతామో తెలియని ఆవేశంతో చుక్కలలో ఆదర్శాలను వెక్కిరిస్తూ వెళ్ళే కవుల్ని రెక్కపట్టుకు నిలబెట్టిన లోకం ఎన్నో దుస్స్పహ దృశ్యాలను" చూపెట్టిందని చెప్పుకున్నాడు అదేకవితలో. వ్యత్యాసం అనే కవితలో కవిప్రపంచానికీ తక్కిన సమాజానికీ వున్న తేడానిగురించి చెప్పి చివరిలో అందమైన ఆత్మవిశ్వాసంతో

అలజడి మాజీవితం
ఆందోళన మాఊపిరి
తిరుగుబాటు మావేదాంతం

అని ప్రకటిస్తాడు. అదే విశ్వాసంతో మళ్ళీ అంటాడు,

ఉన్నచోటు చాలును మీకు
ఇంకా వెనక్కి పోతామంటారుకూడా
మీలో కొందరు
ముందుకు పోతాంమేము
ప్రపంచం మావెంటవస్తుంది
తృప్తిగా చచ్చిపోతారు మీరు
ప్రపంచం మిమ్మల్ని మర్చిపోతుంది
ఆభిప్రాయాలకోసం బాధలు లెక్కపెట్టనివాళ్ళు
మాలోకి వస్తారు
అభిప్రాయాలు మార్చుకుని
సుఖాలు కామించేవాళ్ళు
మీలోకి పోతారు

సమాజంలో వుంటూ సమాజపు చట్రం నుండి బయటిపడి ఏదైనా సాధించాలంటే ఎలాంటి ధైర్యం స్థైర్యం ఉండాలో ఈ కవిత చదివితే అర్థమవుతుంది. అన్నిరకాలుగా ఆధునికతకి అహ్వానంపలికిన శ్రీశ్రీ స్త్రీ వాదాన్ని తన పరిధినుంచి తొలగించాడు. ఒక్క కవిత మచ్చుకైనా స్త్రీల పట్ల శ్రీశ్రీ దృక్పథం ఏమిటి అని చెప్పేందుకు అతని మహాప్రస్థానంలో గాని ఖడ్గసృష్టి లో గాని కనిపించదు. ఇది నేటి స్త్రీ వాదుల పిర్యాదేకాదు ఒకరకంగా శ్రీశ్రీని ఆధునిక వైతాళికునిగా చదివిన ప్రతి విద్యాంసుడి ప్రశ్న గూడా. తర్వాత తరాలవారికి ఈ కనీస బాధ్యత వుంది దీని గురించిన పరిశోధన చెయ్యాల్సిన అవసరం వుంది. తాను నిరసించిన ప్రతిదాన్ని శ్రీశ్రీ తన కవితల్లో సాధనాలుగా వాడుకున్నాడు కాని నిర్లక్ష్యంచెయ్యలేదు. తాను చదివి వద్దనుకుని తిరస్కరించాడుకాని చదవని దానిని దేనిని వద్దనుకోలేదు. స్త్రీ వాదాన్ని శ్రీశ్రీ చదివిన దాఖలాలున్నయా, పూర్తిగా ఎందుకు నిర్లక్ష్యంచేసాడు అని విచారించవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఈ సవాలు తర్వాత తరాల వారికి వదిలేద్దాం.



శ్రీమతి ఈమని కళ్యాణి (వీణ కచేరీ)




శ్రీమతి ద్వారం లక్ష్మి (గాత్ర కచేరీ)

# ఆంటీ...ఆంటీ

**- భావరాజు భారతి**

ఈమధ్య జరిగిన తెలుగు కళా సమితి సభలో జరిగిన ఒక అనుభవంగురించి మీకు చెప్పాలి. స్టేజి మీద లైట్ల వెలుగులో మేమంతా నృత్య ప్రదర్శనం చూస్తుండగా, నా ప్రక్కనుంచి "ఆంటీ మీరు ప్రక్క సీటుకి మారగలరా, మావారు ఇప్పుడే వచ్చారు, సీటు కోసం వెతుక్కుంటున్నారు" అని వినిపించింది. సరే జరిగానుకానీ, ఆ చీకట్లో కూడా ఆగొంతు కొంచెం పెద్దావిడ గొంతులాగే వినిపించిందనుకున్నాను.

తీరా ప్రదర్శనం తరువాత లైట్లు వెయ్యగానే చూస్తే నా ప్రక్కనున్న ఆవిడకి సుమారు నావయస్సే ఉండచ్చ నిపించింది. ఈవిడకి నేను "ఆంటీ" నేమిటి అనుకుంటుండగా ఆవిడ మళ్ళీ నన్ను సంభోదిస్తూ "ఆంటీ, థాంక్సండీ సీటు మారినందుకు" అనే సరికి నాలో ఈవిడకి నేను ఆంటీ లా కనిపిస్తున్నానన్నమాట అప్పుడే అర్ధమయింది. నిజం చెప్పొద్దూ, కొంచెం కోపంకూడావచ్చింది, ఆవిడకన్న కొంచెం లావుగావున్న మాట వాస్తవమేగాని, నన్ను " లావుపాటి పిన్నిగారూ" అని వే ళాకోళంగా సంబోధిస్తున్నట్టనిపించింది.

నేను సైకాలజిస్టుని కాకపోయినా, కొంతమందిని చూసినా, వాళ్ళ మాటలు వింటున్నా, వారెంతో (ముఖ్యంగా ఆడవాళ్ళు) చిన్నవారిగా అనుకుంటూ, వయస్సుని దాచి సుమారుగా వాళ్ళకన్నా ఏడాది పెద్దని పించినవాళ్ళ దగ్గర్నుంచీ "ఆంటీ" అని పిలిచేసి సంతోష పడుతుంటా రనిపిస్తుంది. ఇల్లాంటి వాళ్ళకి నాకెల్లావుంటుందో "ఆంటీ' అనిపించు కోవడం తెలియాలంటే తిరిగి వెంటనే "అవును, ఆంటీ, నేనూ మిమ్మల్ని అదే అడగాల నుకుంటున్నాను" అనెయ్యాలనిపిస్తుంది.

నాకన్నా రెండేళ్ళే పెద్ద అయినా చిన్నప్పుడు నా చేత "లక్ష్మి పిన్నీ" అని పిలిపిం చేది మా అమ్మ చెల్లెలు లక్ష్మిని. కానీ నాకు పాతికేళ్ళుదాటాక తెలిసిందేమిటంటే, వయస్సులో మా పిన్నికీ, నాకూ ఎక్కువ తేడాలేదు, పోతే "పిన్నీ" అంటే తనకే బాగుండదని ఒప్పించేసి "లక్ష్మి" లో కి దిగాను. అసలు విషయం, అమెరికా వచ్చాక "లక్ష్మి ఆంటీ" అని పిలవడానికి నచ్చక.

ఇదివరకిల్లాగే ఏయిర్ ఇండియా ప్లేను ప్రయాణంలో నేను కష్టపడి చేతిలో సంచీని పైన బిన్లోకి తోస్తుంటే జాలిపడి ఏయిర్ హోస్టస్ "ఆంటీ, ఐ విల్ హెల్ప్ యూ" అంటే నాలో సగం వయస్సున్న ఆ అమ్మాయిని చూశాక అంత బాధనిపించలేదు సరికదా ఎంతయినా మనదేశం వాళ్ళమని, పైగా పెద్దవాళ్ళంటే ఎంత గౌరవం అని "ఆంటీ" అని పిలిచి మరీ సహాయం చేస్తోం దనుకున్నాను.

నా చిన్నప్పుడు, మా అమ్మ పెద్దవాళ్ళని "ప్రక్కింటి పిన్నిగార"ని లేక "ఎదురింటి అత్తయ్యగారని" పిలవాలని నేర్పింది. అది మర్యాద లక్షణం అనేది. కానీ కాలం ఎంతమారిపోయిందంటే, మన దేశంలో ఈ మధ్య బజారులో కూరల మ్మేవాడు, పాలమ్మేవాడు, పత్రికలమ్మేవాడు మాత్రమేకాదు నాకెటువంటి చుట్టమూకాని దారినపోయే దానయ్యకూడా అదే పిలుపు "ఆంటీ...ఆంటీ" అంటూ. విశాఖపట్నంలో చీరలు కొందామని వెళ్తే అక్కడకూడా నాకు తెలియని మేనల్లుడొకడు తయారయ్యాడు "అంటీ ఈ చీర మీకెంతో బాగుంటుంది, నేను నిజం చెప్తున్నా"నంటూ. ఎంతకూ వదలకుండా పదే పదే "ఆంటీ...ఆంటీ" అంటూనే వుండే సరికి అసలు చీర కొందామని మన్సుకి అని పించినా నా చెవులూ, మనస్సూ మాత్రం వీడు నిజంగా చుట్టమనుకుంటున్నా వేమో, "అట్టే చీరలమ్మేవాడు" అని హెచ్చరించాయి.

"ఆంటీ" పిలుపు గురించి చెప్పినప్పుడల్లా, మావారికిదంతా తమాషాగ అనిపిస్తుంది, మరీ అంత గొడవచేస్తావెందుకూ, నువ్వుకూడా నవ్వేసి వదిలెయ్యడం నేర్చుకో అనేస్తుంటారు. ఎందుకంటే, అమెరికాలో చాలా సంవత్సరాలుగా మావారి కారులో పెట్రోల్ పోసే మన ప్రవాశాంధ్రుడు ఒకతను మావారిని "అంకుల్" అని పలకరిస్తాడు సాదరంగా. అల్లా పిలిపించుకోవడం మావారు పట్టించుకోరు సరికదా, నవ్వుతూ ఇవ్వాళ మా చుట్టం పలకరించాడని చెప్తుంటారు. శలవలలో కొన్నాళ్ళు వెళ్ళకపోతే "పెట్రోలు కోసం రా లేదేమి అంకుల్?" అని మరీ మరీ ఆడుగుతాడట.

కొన్నేళ్ళ క్రితం మా స్నేహితుల అమ్మాయి, మా వారికన్నా పాతికేళ్ళపైనే చిన్నదైన "ఉష" చిన్నప్పటినుంచీ మా ఎదురుగా పెరిగిన అమ్మాయి, మావారిని ఇప్పటి పద్ధతి ప్రకారం "అంకుల్" అని పిలుస్తూండేది. కాలేజీ చదువు తరువాత, మావారి కంపెనీలో ఉద్యోగంలో చేరింది. ఆఫీసు హాలులో కనబడినా మీటింగులలో మాట్లాడాలన్నా అటు ఉష, "అంకుల్"ని ఎలా సంభోదించాలో తెలీక తికమక పడేది. మా వారికి కూడా అందరి ఎదురుగా "అంకుల్" అని పిలిచేస్తుందేమోనన్న భయం వుండేది. అందుకేనేమో వీలయినంతవరకూ ఇద్దరూ తప్పించుకు తిరిగేవారని నాకు అనిపిస్తుంది. ఎందుకంటే, ఉష కనిపించిందా, ఎల్లావుంది, మాట్లాడారా అని అడగగానే, మావారు గదిలోంచి అర్జంటుగా పనున్నట్లు తప్పించుకునేవారు. ఇప్పుడు ఇద్దరూ ఆ కంపెనీ వదిలేశారనుకోండీ! ఇప్పుడు ఉష "అంకుల్" అని పలకరించడం, మావారు నవ్వుతూ మాట్లాడడం మామూలయింది.

ఇల్లా చెప్పుకుంటూపోతే "ఆంటీ...అంకుల్" కధలు చాలా చెప్పగలను. చివరకి నాకనిపించే చట్టం కాని చట్టం ఏమంటే, కనీసం పాతి కేళ్ళు చిన్నవాళ్ళయి, ఒక తరము చిన్నవాళ్ళయితేనేగాని, తమ కన్నా పెద్దవాళ్ళని "ఆంటీ" అని గాని "అంకుల్" అని గాని పిలువ రాదు! మరిమీరేమంటారు?

# ఒంటరి

**పద్మజ వక్కలగడ్డ,** Monroe Twp , NJ

జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు మనకు అన్ని వున్నా ఒంటరిగా మిగిలాము అనిపిస్తుంది. బాధలో ఉన్నప్పుడు మనకంటే గొప్పవాళ్ళు ఇంకా పెద్ద బాధలో వున్నారని తెలిసినప్పుడు ఆ బాధ కొంత వరకు తగ్గుతుంది.

ద్రౌపది

గొప్ప సామ్రాజ్యనికి రాజయిన ద్రుపద మహారాజ పుత్రిక, పాంచాల దేశ యువరాణి, మహాభారత యుద్దంలో పాండవుల తరపున సైన్యాధిపతిగా వున్న వీరుడు, దుష్టద్యుమ్నుడి చెల్లెలు స్వయంవరంలో ఎందరో వీరులు ఛేదించలేని మత్స్యయంత్రాన్ని ఛేధించిన అర్జునుడికే కాక మరో నలుగురు వీరాధి వీరులకు పట్ట మహిషి. అన్నిటినీ మించి సకల విద్యా పారంగాతురాలు. అంత గొప్ప ద్రౌపదిని కౌరవ సభలో జూదం వ్యసనంలో ధర్మరాజు పట్టపురాణి అయినా కూడ పణంగా పెట్టాడు. అంతఃపుర పద్ధతి ప్రకారం తెరచాటున తప్ప యెదురుగా చూడటానికి కూడా అనుమతి వుండని ద్రౌపదిని దుశ్శసనుడు శిరోజాలను పట్టి కౌరవ సభలోకి తీసుకు వచ్చాడు. వస్త్రాపహరణం చేయటానికి ప్రయత్నం చేసాడు. అయిదుగురు వీరులయిన భర్తలు, సకల శాస్త్ర కోవిదులయిన భీష్ముడు, ద్రోణాచార్యుడు, విదురుడు... ఇల ఎంతోమంది అండగా ఉండవలసిన వాళ్ళు ఏ సహాయము చేయలేదు.

ద్రౌపది ఒంటరిగా మిగిలింది.

స్నేహితుడు శ్రీకృష్ణుడు మాత్రమే ఎవరికీ కనపడకుండా సహాయం చేసాడు.

సీతా దేవి

జనక మహారాజ పుత్రిక, మిధిలా దేశ రాజకుమారి, సకలవిద్యా పారంగాతురాలు. ఎందరో వీరులు ఎత్తలేని శివ ధనస్సుని సహితం ఒక్కతే ఎత్త గలిగిన వీర వనిత. ఎంతో గొప్ప సూర్య వంశానికి, దశరథ మహారాజు కు కోడలు. వీరుడు, సకల నీతి శాస్త్రాలు అభ్యసించిన శ్రీరామచంద్రుని భార్య.

రావణ సంహారం తరువాత అయోధ్యకు తీసుకు రావలసిన రాముడు సీతను వదిలి వేసాడు. ఒంటరిగా నిలిచింది సీత. అగ్ని ప్రవేశం చేసింది. చూలాలిగా ఉన్న సీతను అడవిలో వదిలి వేసి నప్పుడు కూడ ఒంటరిగా నిలిచింది.

(మన generation లో అందరికీ వచ్చే doubt - కనీసం జనక మహారాజు కూడ రాముడిని question చెయ్యలేదా? కానీ నిజం ఏమిటంటే, చాల మంది ఆడవాళ్ళకి ఇప్పటికీ పుట్టింటి నుండి వచ్చే answer - మేము involve అవ్వకూడదమ్మ.)

Yes. అప్పుడు ఒంటరిగా మిగలాలి. బ్రతకాలి. గొప్పగా బ్రతకటానికి ట్రై చెయ్యాలి.

ఊర్మిళ

లక్ష్మణుడి భార్య, సీతకు చెల్లెలు, ఈమె కూడ మిధిల దేశ రాజకుమారి. అన్నా వదినలతో వెళ్ళేటప్పుడు భార్యను కనీసం అడగలేదు. At least information కూడ ఇచ్చాడో లేదో తెలియదు. అంతఃపురంలోనే ఒంటరిగా నిలిచింది.

చాణుక్యుడు

చాణుక్యుడి అసలు పేరు విష్ణుగుప్తుడు. తండ్రి ఛణకుడు మగధ రాజధాని పాటలీపుత్రంలో అర్ధశాస్త్రం లో ఆచార్యుడు (Professor in Economics). మంత్రి సత్తార్ కు మంచి మిత్రుడు.

రాజు ధనానందుడు 'కంచే చేను మేసిన' తీరున ప్రజల డబ్బుని అక్రమంగా దాచినప్పుడు మంత్రి సత్తారు ఏమి చెయ్యాలో తోచక అర్ధశాస్త్రం లో ప్రావీణ్యుడు మిత్రుడు అయిన ఛణకుడి దగ్గరకు వస్తాడు. ఛణకుడు, మంత్రిగా నీ కర్తవ్యం ప్రజలకు ప్రతినిధిగా నిలవటమే కానీ రాజుకు కాదు అని సలహా ఇస్తాడు. మంత్రి సత్తారు మంత్రివర్గ సమావేశంలో రాజు ధనానందుడిని ఎదిరిస్తాడు. మంత్రి సత్తారుని బంధిస్తారు. ఛణకుడు రాజు ధనానందుడికి వ్యతిరేకంగా సభలు చేస్తాడు. బంధింపబడతాడు. రాజద్రోహి గా ముద్ర పడుతుంది.

విష్ణుగుప్తుడు మొదటిసారి నేను ఛణకుడి పుత్రుడు చాణుక్యుడిని అని తల్లికి చెపుతాడు. గురుకులంలో నుండి పంపి వేయబడతాడు. బ్రహ్మచారిగా బిక్ష కూడా దొరకదు. మరి రాజద్రోహి పుత్రుడు కదా! తల్లి మరణిస్తుంది. స్నేహితులు తమ ఇంటికి రమ్మని పిలుస్తారు. రానని, ఏ బాధ్యత లేని ఒంటరిని అని చెప్తాడు.

ఒంటరిగా మిగిలాను అని depression లోకి వెళ్ళ లేదు. తండ్రి వారసుడిగా అర్ధశాస్త్రం అభ్యసించటానికి తక్షశిల బయలుదేరుతాడు. దారిలో అవమానాలు కూడా ఎదురౌ తాయి. ధనశ్రేష్టి అనే గుప్తుడు తన బండిలో తక్షశిలకు చాలదూరం తీసుకు వెళతాడు. దారిలో గురువుగా బోధనలు కూడా చేస్తాడు. తక్షశిలకి దారి చూపిస్తాడు. ఒంటరిగా చాణుక్యుడు తక్షశిల చేరుతాడు.

తరువాత మనందరికీ తెలిసిన విషయమే చాణుఖ్యుడు ఎంతటి మేధావి.

He was a great politician. Even today he is renowned for his intelligence. Man behind 'Golden Age of Guptas'. Though he was a professor in economics he played politics to get Chandra Gupta Mourya onto throne. His writings were also known as కౌటిల్యుడి అర్ధశాస్త్రం.

ఒంటరి గానే అన్ని సాధించాడు. నా అన్న వాళ్ళు, ఎప్పుడూ తోడుగా ఉండవలసిన సొంత వాళ్ళు సహితం, ఒక్కోసారి కష్టాల్లో మాట సహాయానికి కూడ రారు. అది మనం ఎలా అయిన అన్వయించు కోవచ్చు: మంచిగా ఉన్నప్పుడు **పలికారు**; వాళ్ళకి అవసరం ఉన్నంతకాలం మాట్లాడరు; ఏరు దాటిన తరువాత తెప్ప తగల వేశారు -- ఇలా ఎన్నో అనుకోవచ్చు. కానీ వాళ్ళ nature తెలిసింది అని వదిలి వెయ్యటం కంటే చేయగలిగింది ఏమి లేదు.

కొంతమందికి సాయం చేయాలనీ ఉన్న Environment + Family conditions లాంటివి ఉంటాయి వాళ్ళకి (కౌరవ సభలో బిష్మ్మడు, ద్రోణుడు లాగా). ఒక్కటే చేయగలము. ఒంటరిగా నిలవాలి. బ్రతుకు సాగించాలి. భయపడకుండా మనకు ఉన్న వనరులతో ఎదగటానికి ప్రయత్నం చెయ్యాలి. At least మనకు ఉన్న బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటానికి ప్రయత్నం చెయ్యాలి. (మనం చేయగలిగింది ప్రయత్నం మాత్రమే).

పైన చెప్పిన characters ఆందరూ final గా అందరితోను కలిసారు. వాళ్ళు అనుకున్నది సాధించారు. ఒక్కళ్ళమే మిగిలాము అని depression వచినప్పుడు think about them. At least కొంత ఉరట కలిగి ముందుకు సాగటానికి ప్రయత్నం చేస్తాము.

## పాపల చెలిమి

విరిసీవిరియని పువ్వు
నవ్వీ నవ్వని నవ్వు
కురిసీ కురియని జల్లు
తడిసీ తడవని కళ్ళు
మెరిసీ మెరవని మెరుపు

చూసీ చూడని చూపు
మొలిచీ మొలవని మొలక
అలిగీ అలగని అలక
పిలిచీ పిలవని కోయిల పిలుపు
పలికీ పలకని *తేనెల* పలుకు

కదిలీ కదలని మబ్బు తునక
నడిచీ నడవని *బుడి బుడి* నడక
చిన్నారిపొన్నారి పాపల చెలిమి
నిస్వార్ధ ప్రేమకు *నిండిన* కలిమి

**ఝాన్సీ యెలమంచి**


THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## ఇదో రకం వితరణ

**- రాధిక, కాకినాడ**

గురుమూర్తిగారు కోనసీమలో నున్న కొత్తపేట మండలానికి ఎమ్.ఎల్.ఏ గా ఎన్నికయ్యారు. ఆయనకు సంఘసేవ అంటే ప్రాణం. ఆయన చదువుకునేటప్పుడు కలెక్టరో, ఐ.పి. ఎస్. అధికారో కావాలనుకునేవారు. కానీ చదువు వంట బట్టక డిగ్రీ తోనే ఆపేసారు. ఆ తరువాత రాజకీయాలలోకి వచ్చేసి ప్రజలకు సేవ చేస్తున్నారు. ఇటీవలన ఆయన ప్రజలకు సేవచేసే మరో అవకాశం దొరికింది. ఆ అవకాశం పేరు తుఫాను.

ఆంధ్రప్రదేశ్ అంతా గొలుసు వర్షాలతో అతలాకుతలం అయింది. ఆ గొలుసు పొరబాటున తెగినా వరుణుడు వెంటనే దానిని అతికేసి ప్రజలకు దురదృష్టం కానుకగా అందించేస్తున్నాడు. ఇంతకాలం అనావృష్టి ఇప్పుడు అతివృష్టి. ఆంధ్రదేశమంతటా ఎక్కడ చూసినా వర్షాలు, నీరు, బురద కనిపిస్తున్నాయి. వర్షాలు రోజులలో నుండి వారాలు, వారాలలో నుండి నెలలకు పొడిగింపబడుతున్నాయి. పంట నష్టంతో వందల, వేల, లక్షల ఎకరాలకు పాడిగట్టినట్లు అవుతున్నాయి. పాడిపంటలు సర్వనాశనం అయ్యాయి. వర్షం నీరు లోతుగా నున్న రోడ్లనే కాక, రైలు పట్టాలనూ ఆక్రమించేసరికి బస్సులకు, రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది. మరి నీరు పల్ల మెరుగుకదా! ప్రభుత్వము ప్రజలకు చేస్తున్న ధన సహాయం మాకు అందడం లేదని బాధితులు, మేము చేస్తున్నామని ప్రభుత్వము అంటున్నారు.

ఇక్కడ నిజం దేవుడెరుగు పరిస్థితి.

ఇటువంటి సమయంలో గురుమూర్తి రంగంలోకి దిగి అందరికీ ఆహారం, మందులు అందేటట్లు చూస్తున్నాడు. వర్షబాధితుల సహాయార్థం అందరి దగ్గరా విరాళాలు సేకరిస్తూ అది ప్రభుత్వానికి అందజేస్తూ అడపా తడపా టి.వీ. లో కనిపిస్తున్నాడు. ఈ తుఫాను రాకకు, నష్టానికి కారణం కేంద్రమని రాష్ట్రం, మేము కాదు అమెరికా అని కేంద్రం నిందలు వేసుకుంటున్నాయి.

గురుమూర్తి అందరి దగ్గరా విరాళాలు వసూలు చేస్తున్న సందర్భంగా ప్రెస్ వాళ్ళు గురుమూర్తిని "సార్ మీ వంతుగా తుఫాను బాధితులకు ఎంత విరాళం ఇస్తున్నారు?" అని అడగగానే ఆయన కొంచెంసేపు ఆలోచించి " రెండు లక్షలు " అనేసాడు. అంతే, ఆ విషయం ప్రెస్ వాళ్ళు ఇటు టి.వీ. లకు అటు పేపర్లకు చెప్పేసారు.

గురుమూర్తి భార్య గాయత్రి భర్త చేసిన పనికి తెల్లబోయింది. ఎందుకంటే అంత డబ్బు భర్త దగ్గర లేదని ఆవిడకు తెలుసు. పంట చేతికొస్తే డబ్బులు వచ్చేవి. కాని ఆ ఆశ లేదు. వరి నవనవలాడుతూ ఉండవలసిన చోట వర్షపు నీటితో గోదావరి పొంగుతున్నట్లుగా ఉంది. నీటితో అణగ దొక్కబడిన వరిపంట బలాత్కారానికి గురయిన స్త్రీలా నిస్సహాయంగా నీటి అడుగునే ఉండిపోయింది. తాటాకు ఇళ్ళు నిండా మునిగిపోయి ఇళ్ళ కప్పులు మాత్రం నీటి మీద కనిపిస్తున్నాయి. ఆ దృశ్యం చూడడానికి మనోహరంగావున్నా ఆ అందం వెనుక అంతులేని దురదృష్టం ఎవరూ తీర్చలేని కష్టం దాగివున్నాయి. ఆగిఆగి వర్షం దెబ్బలు కొడుతూనే ఉంది. ఎత్తుగా వున్న ఇళ్ళచుట్టూ నీరు నిలబడి పోయి బెస్ మెంట్ అంతా సిమెంట్ తో కాక నీటితో కట్టారా అని అనిపిస్తుంది. అలాంటి ఇళ్ళు ద్వీపకల్పాల్లా సముద్రంలో నున్న విష్ణుమూర్తి శయనతల్పాల్లా కనిపిస్తున్నాయి. వరితో పాటు దానికి సహకారంగా అరటి, కొబ్బరి, అపరాలు, పత్తి అన్నీ పోయాయి. సూర్యుణ్ణి అరచేతితో ఆపలేము. వర్షాన్ని గొడుగుతో నిలపలేము.

గురుమూర్తిని ప్రెస్ వాళ్ళు మరలా వచ్చి రెండు లక్షల విరాళం గురించి అడిగారు. ఇస్తానయ్యా ఉండండి అంటూ వాళ్ళను బుజ్జగించి పంపేసి మనసులో ఇలా అనుకున్నాడు. విరాళం సంగతి పక్కనపెట్టి ముత్యాలముగ్గులోని రావుగోపాలరావు టైపులో ముందు బాధితుల విషయం విడిచిపెట్టి నీటి అందాన్ని తిలకించండయ్యా, నిరంతరం కురుస్తున్న వర్షం ముత్యాల వానలాగ, అన్నిచోట్ల నిండిన నీరు బంగారు రంగులో నున్న జాణలాగ, చెట్లను కూల్చేసె ఈదురుగాలి వీనుల విందైన వీణ శబ్దం లాగ అనిపించడం లేదూ? చూసి ఆనందించండి, ప్రతీ మనిషికి కష్టంలో కూడా కళాపోషణ ఉండాలయ్యా అని చెప్పాలనిపించింది. కానీ అలా చెబితే వారు బడితె పూజ చేస్తారని భయపడి పైకి అనలేదు ఆ మాటలు.

నిజమే మరి ఇంట్లో గ్రాసముంటే కదలని కడుపులో చల్ల. విలయతాండవం చేస్తున్న ప్రకృతిని చూసి పరవశించవచ్చు. లేదంటే ఆకలికడుపులో గుల్ల. అసలుకి వడ్డీ చేర్చినట్లు పొంగి పొరలుతున్న ఆ నీటికి కన్నీటిని కూడ జోడిస్తున్నారు బాధితులు. నీరు మంటలను ఆర్పాలి. కాని ఈ వర్షం నీరు కడుపులోను, జీవితంలోనూ మంటలను రేపుతుంది. గండ్లు పడుతున్న కాలువలు, నదులు ప్రజలను కడగంట్లపాలు చేస్తున్నాయి. నీట మునిగిన ఇళ్ళలో ఎవరికీ తిండీ, నిద్ర లేవు. ఆ ఇళ్ళు నరకానికి నకళ్ళు.

గురుమూర్తి యధావిధిగా టి.వీ.లో కనిపిస్తూనే వున్నాడు. ఆకలి బాధితులను ఒదారుస్తూనే ఉన్నాడు. ఆకాశానికి జలుబుచేసింది. వరద బాధితులను ఆసుపత్రి పాలు చేసింది. ఎటుచూసినా నీరు, నీరు, నీరు. ఇది వెన్నిస్ నగరాన్ని తలపింపజేస్తుంది. పెట్రోలు వాహనాలు నడవడం లేదు. పడవలే కావాలి ఆ నీటికి. ఇల్లు సగం వరకూ మునిగిపోయిన జనాలు ఇళ్ళలో ఉండలేక, బయటకు పోలేక తల్లడిల్లిపోతున్నారు. ఇది వాయుగుండమా, దినదిన గండమా, తుఫాను ప్రకృతిని తుడిచిపెట్టేసే ప్లానా, గాలివానా, గజగజ లాడించే జబ్బుల దవాఖానా అన్నట్లుంది. బాధితులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వున్నారు. ఎడతెరిపిలేని వర్షాలతో ఎక్కడ చూసినా బురదనీరు ఆ నీటిలో పాములు, చేపలు, నత్తలు ఆ పై కరెంటు కోట. ఈదురు గాలులకు చెట్లు పడిపోయి లాండ్ లైన్ ఫోనులు మ్రోగడం లేదు. కరెంటులేక సెల్ లూ మోగడం లేదు. రాత్రుళ్ళు భయంకరమైన కీచురాళ్ళ శబ్దం.

ఆఖరికి ప్రెస్ వాళ్ళు వదలకుండా 'గురుమూర్తిగారూ, మీరు విరాళం ఎప్పుడు ఇస్తున్నారు?' అని అడిగిన ప్రశ్నకు ఆయన చిరునవ్వు నవ్వి 'నిజానికి నేనూ తుఫాను బాధితుణ్ణే. నేనూ విరాళం తీసుకునే పరిస్థితిలో ఉన్నాను. అయినప్పటికీ నేను ఇచ్చే డబ్బు డైరెక్టుగా కాక ఇండైరెక్టుగా ఇస్తాను. ఇది సంతకం లేని చెక్కు కాదు. నా దగ్గర డబ్బులు లేని చిక్కు. నాకు పలివెలలో పన్నెండు ఎకరాలు వున్నాయి. అవి ఒక్కక్కరికి లక్ష చొప్పున ఇద్దరికి కౌలుకి ఇచ్చాను. తుఫానుకి పంటంతా పోయిన కారణంగా వారి కౌలును మాఫీ చేస్తున్నాను. నేను నావంతుగా ఆ ఇద్దరికీ చెరో లక్షా ఇచ్చినట్లే కదా. వారిని ఆత్మహత్యలనుండి కాపాడినట్లేగదా' అన్నారు. ప్రెస్ వాళ్ళు మొదట తెల్లమొహం వేసారు. తరువాత ఆయన చెప్పిన విషయం కాదనలేకపోయారు. ఆ వివరణ సబబెననిపించింది వారికి. వాతావరణ నష్టానికి ఇదోరకం వితరణ.

---

## వసంత విహారం

వచ్చింది వచ్చింది వసంతం
తెచ్చింది తెచ్చింది తనతో  అందం!!!
ఆకాశాన నీలిమేఘాలు
భూమిపై పచ్చిక తివాచీలు
అటు జామపళ్ళు కొరికి ఎగిరే రామ చిలుకలు
ఇటు పూవులమధ్య తిరిగే  సీతాకోకచిలుకలు
ఉద్యానవనంలో జవరాళ్ళ రంగురంగుల
కోకలు
ఉయ్యాలలూపే  తల్లితండ్రులు కేరింతలు కొట్టే
పిల్లలు,
కూ అని కూసే కోయిలలు విరబూసే  మల్లెల
పరిమళాలు
తెచ్చింది తనతో ఆనందం ఇచ్చింది ఎంతో
వినోదం
ఎన్ని  విశేషాలు! అవునేమో  ఇవన్నీ దేవుని
మహిమలు!!!
వచ్చింది వచ్చింది వసంతం
తెచ్చింది తెచ్చింది  తనతో   అందం!!!

**రాయపూడి జయ**


Roopa Nampally
Weichert Sales Associate
Weichert, Realtors
EQUAL HOUSING OPPORTUNITY
MULTIPLE LISTING SERVICE MLS
REALTOR

Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi
SOLD Weichert Realtors

# జీవన వాహిని –తెలుగు తనపు వెలుగు జిలుగులు

**జె. శ్యామసుందరిశర్మ, Hyderabad**

ఏ జాతి అయినా తన ప్రత్యేకతను తన ఆచార వ్యవహారాల్లో ప్రకటించుకుంటుంది. ఒక దేశపు ప్రజలను గురించి తెలుసుకోవాలి అంటే వారి ఆచార వ్యవహారాలను పరిశీలిస్తే ఆప్రజల విశిష్ట మైన లక్షణాలు అందులో ప్రస్ఫుటంగా గోచరిస్తాయి. కట్టులో బొట్టులో ఆటపాటల్లో ఆభరణాల్లో ఆరాధనల్లో పండగల్లో వీటన్నింట్లో ప్రజల సజీవ వ్యక్తిత్వం మనకు దర్శన మిస్తుంది. "సామాన్యులు ఎలా బతికేవారు? సాధారణ మానవుల జీవన స్రవంతి ఎలా ప్రవహించేది?" అనే విషయాలన్నీ తెలుస్తాయి.

శాతవాహనుల కాలంలో కాకతీయుల యుగంలో రాయల రాజ్యంలో తెలుగు జీవితం ఎలాంటి ఆచారాలను అనుసరించేదో మనకు అర్థం అవుతుంది. అప్పుడు తెలుగు జీవితపు సమగ్ర సౌందర్యం అపార వైభవం అన్నీ మన మనో నేత్రాలకు సాక్షాత్క రిస్తాయి.

ఆ సమగ్ర సౌందర్యం ఆ సంపూర్ణ వైభవం ఛాయా మాత్రంగా నేటికీ తెలుగువారి ఆచార వ్యవహారాల్లో తొంగి చూస్తూనే వున్నాయి. తెలుగు గుండెల్లో మెరిసే సౌందర్య పిపాస, సహజీవనాసక్తి, శౌర్య ధైర్యాలు, త్యాగ కారుణ్యాలు మనం జరుపుకునే పండుగల్లో నోముల్లో వ్రతాల్లో మన జీవన గమనం లోని ప్రతి పద విన్యాసంలోనూ, ప్రతి కదలికలోనూ దర్శన మిస్తూనే వున్నాయి. తెలుగు దేశంలో స్త్రీ పురుషుల వేష ధారణలో ప్రత్యేకమైన ఆకర్షణ కనబడుతుంది.

కొండల్లో తొంగిచూసే అరుణారుణ బింబం లాగ తెలుగు వనిత నుదుట దిద్దిన కుంకుమ శోభలు వెదజల్లుతుంది. కళ్ళకు కాటుక దిద్ది కడవ నడుమున బెట్టి సిగలో పూలు తురిమి నీళ్ళ కోసం బావులకు, చెరువులకు నడిచి వెళ్ళే పల్లె యువతుల సోయగాలు మనసును కదల్చి వేస్తాయి, మనల్ని కలవర పెడతాయి!!

కాలి కడియాలు చేతి గాజులు అడుగుల సవ్వడికి సంకేతాన్ని సంతరించే మధుర సన్నివేశాలు తలచుకున్నప్పుడు కబుర్లకు కాలక్షేపాలకు, కలలకు, కల్లలకు ఆలవాలమైన నీలాటి రేవు గుర్తుకు వచ్చినపుడు తెలుగుతనం ముమ్మూర్తులా మన ఎదుట నిల్చి పలకరిస్తున్నట్లు అనిపిస్తుంది!!

ఒకనాడు ముక్కెరలు అడ్డబాసలు, దండకడియాలు, జిగినీలు, అడ్డిగలు, నాగవత్తులు, మురుగులు, కడియాలు, గొల్లెపు గొలుసులు, పట్టాలు తెలుగు వనిత శరీరాన్ని అలంకరించి అలరించేవి. కాలక్రమేణా కొన్ని నగలు మారినా తెలుగు జాతీయత నేటికీ గజ్జెల పట్టెడలోనూ, కాసుల పేరులోనూ కనపడుతూనే వుంది.

ఇతర ప్రాంతీయ ప్రభావాలు సోకని కాలంలో తెలుగు తల్లి కాసెకట్టుతో సిగచుట్టతో ప్రత్యేకతను చాటేది. అలాగే పురుషులు తలపాగాతో, ధోవతులతో ఠీవిని చాటే మీస కట్టుతో తెలుగు వెలుగును వెదజల్లే వారు. కట్టులో, బొట్టులో తెలుగుతనం వుట్టిపడిన ఆకాలం ఈనాడు మనకు కొంచం దూరమైనా మనకావ్యాలలో, ప్రభంధాలలో, పల్లెపదాలలో, కధల్లో భద్రమైన స్థానాన్నే అలంకరించింది.

గుజరాతీ స్త్రీల వస్త్రధారణ కవచంలాగ శరీరాన్ని మరుగు పరుస్తుంది. ద్రావిడ స్త్రీ కట్టు మరీ తేటగా వుంటుంది. కానీ తెలుగు వనితల కాసె కట్టు అర చాటుగా శరీరపు వంపులు దోబూచులాడుతున్నట్లు వుంటుందని కవులు ప్రస్తుతించారు.

ఆట పాటల్లో తెలుగుతనం తేటగానే కనపడుతుంది. గుజ్జనగుళ్ళు, బొమ్మల పెళ్ళిళ్ళు, పాపాయి ఆటలు ఈనాటికీ మనం చూస్తున్నాం పల్లెల్లో. తెలుగు బాలురు ఈనాటికీ చెడుగుడు, బొంగరాలు, గాలిపటాలు లాంటి చరిత్ర ప్రసిద్ధమైన ఆటల్ని వదల లేదు.

ప్రభంధాలలో "గుప్తమణి" అని పేర్కొన్న ఆటని ఈనాటికీ మన పిల్లలు "చుక్కా చుక్క పుల్ల" అనే పేరుతో ఆడుతూనే వున్నారు. టెన్నిస్, క్రికెట్ లాంటి విదేశీ ఆటలు ఎన్ని వచ్చినా పల్లె పట్టులో తెలుగు ఆటలు నిరాటంకంగా సాగిపోతూనే వున్నాయి.

తెలుగు పండగలను చూస్తే ఎంతో ఆనందమవుతుంది. ఎన్నెన్నో పండగలు ఆత్మ బంధువుల లాగా వచ్చి పలకరించి పోతూనే వుంటాయి. పెద్దవి చిన్నవి కూడా ముఖ్యంగా "సంక్రాంతి" తెలుగు వారి అందాన్ని ఆనందాన్ని ప్రతి ఫలింప చేస్తుంది. బీరాయి పువ్వులు, గుమ్మడి, బంతి, చామంతులు – కొత్త ధాన్యం, గొబ్బిళ్ళు , హరిదాసులు, కొత్త అల్లుళ్ళ సరదాలు, బొమ్మల కొలువులు పేరంటాలు సౌభాగ్యం సంతోషం సౌదర్యం సంతృప్తి వెల్లి విరిసే సంక్రాంతి పండుగ మరపురాని ఆనందానుభవం. పసుపు కుంకాలు బుడబుక్కల వాళ్ళు జంగందేవర శంఖారావాలు తెలుగు జీవితాల్లో నవ నవోన్మేషాన్ని ఆశాభరితమైన జీవన గమనాన్ని సూచిస్తాయి.

దసరా తెలుగు వారి మధురమైన పండుగ. సుఖ దుఃఖాలను మేళవించే ఉగాది. వుయ్యాల పండగలు, శ్రావణ మాసం నోములు, వ్రతాలు ఎన్నెన్నో. తను కొర నోములు నోచినా ఏదయినా లోపించినా తన భావి సంతతికి అమంగళం ప్రాప్తిస్తుందన్న భయంతో, ముగ్ధ హృదయంతో స్థిర విశ్వాసంతో తెలుగు వనిత కల్యాణ జీవన ప్రాంగణంలో నిలబడి ఎన్నెన్ని నోములో ఎన్నెన్ని వ్రత దీక్షలో కొనసాగిస్తుంది. మూగ నోములో

"మౌనముద్ర  చెదరకుండా కాపాడుకుంటూ కాటుక కళ్ళతో గంధపు పూతతో తన కమ్మని పాలబుగ్గ అయిన పతి కోసం ఎన్నో నోములు" కిమ్మనకుండా నోచే తెలుగు పడుచు హృదయంలో మాగిన నెయ్యపు తియ్య దొంతరలు తరచినకొద్దీ మధురంగా కనిపిస్తాయి. ఈ నియమాలు దీక్షలు "పతిని సుధామయ మూర్తిగా" చేయడానికి తెలుగు యువతి చేసే ప్రయత్నంగా గ్రహించిన నాడు వాటిలోని కాఠిన్యం మాధుర్యంగా మారిపోతుంది. "మధుర భావమయి ముందు పరగిన చాలు వ్యధలన్ని మధురమై విరియిచుండు".

తెలుగు నేల మీద ఏ ఆచారాన్ని తిలకించినా ఏ వ్యవహారాన్ని పరికించినా తెలుగు తనపు వెలుగు జిలుగులే తొంగి చూస్తాయి. దేశమంటే మనుషులోయ్ అన్నారు గురజాడ వారు. ఈ మనుషుల ఆహార విహారాల్లో వేష భాషల్లో ఆట పాటల్లో పూజల్లో నోముల్లో విలాసాల్లో తెలుగుతనం తేటతెల్ల మవుతుంది, నవ్వుతూ పలకరిస్తూ విమల గానమై ఆలపిస్తుంది మధురాతి మధురంగా!!

******

## అమ్మ

**డా. దేవరకొండ వేంకట సుబ్బారావు**

బ్రతుకు  దెరువుకై ఏవేవో తీరాలకు
కొట్టుకుపోయిన కెరటాలం....
అమ్మ వున్నా లేనట్టుగా
రోజులు గడి పేస్తున్నాం.
ఫోన్  పలక రింపు లు తప్ప...
అమ్మ చేతి గోరు ముద్ద  తిని ఎన్నాళ్ళో.....
కన్నీరైనా, ఆనందమైనా
అమ్మ తో గడిపిన రోజులు బాగుంటాయి
అందం గా  గుర్తు తెచ్చుకోడానికి,
ఊహల్లో మళ్లీ మళ్లీ బ్రతికేయడానికి..,
సగం మనసు అమ్మ వైపు పోతోంది...
మరో సగం పోలేక , ఉండలేక నలిగిపోతోంది

ఎవరికోసం ఈ పరుగు....
అమ్మని, అమ్మ ప్రేమని వదిలేసి ?.....
మన పిల్లల కోసమే కదా అని
మనసు సముదాయిస్తుంది......
మనం కన్న వాళ్ళ కోసం....
మన కన్న వాళ్ళకి దూరం గా వుండాలా ?
మన పిల్లల భవిష్యత్తు కోసం...
తల్లి తండ్రుల ప్రేమ కి దూరం గా ఉండాలా?
జవాబు తెలియని ప్రశ్నలు....
జీవితం లో చాలా విషయాలని
కరెన్సీ నోట్లకి తాకట్టు పెట్టేసామేమో……
ఏమో కాలమే సమాధానం చెప్పాలి...... !!!!

---

## వసంతగీతం

**- తమ్మినేని యదుకులభూషణ్**

వెచ్చని వసంతాన్ని
మాటలతో వ్యర్థం చేయకు.
కాలువ వెంట చెక్కగేటు పక్క

వింతరంగు పూలు
కొంత సమయం కేటాయించు

మహావృక్షాల ఆకులను,
మొదళ్ళను కదిలించే సూర్యస్పర్శను

మంచులో మెత్త బడిన
పూవుల, ఆకుల సుగంధాన్ని
మోసుకువచ్చే
మలయపవనాన్ని-కీర్తించు !!

స్నేహితుడా !
గోడగడియారం చేతులతో
కరచాలనం చేయకు
నిగూఢారణ్యాలను

బలిష్టపాదాలతో కలియతిరుగు

గుహాముఖాల్లో హర్యక్షరవం
ఎండిన కొమ్మను పట్టుకు వేలాడే ఎలుగు
పథికుడా! బలంగా-జీవించు,
మరణించు.

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

**Cordially Invites You to**

# The Annual Family Picnic

Games Entertainment & Vana Bhojanam

## వేసవి వనభోజనాలు

ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆంధ్ర వంటకాల రుచులు,

ఆట, పాట మరియు ముచ్చట్లు





**Location**:
Johnson Park, Grove 5, River Rd, Piscataway NJ 08854
*(This Grove is right across Rutgers Stadium on River Road in Piscataway)*
**Date/Time**:
07-August-2011 (Sunday) 11 AM onwards



**Admission Free**
Please sign-up at
**http://www.tfas.net/year11/picnic/psign11.html**
with headcount and specify items you will bring as volunteer



**Enjoy the Andhra Food, Games and Entertainment. Children and adults can participate in games and prizes are awarded to winners**

***Clothing Donation Drive by TFAS Youth***
Please help by bringing your clean, gently worn clothes, shoes, hand bags, linens & stuffed animals

*For more details and directions visit http://www.tfasnj.org or contact*

| | | | |
|---|---|---|---|
| Anand Paluri | 201 207 3214 | Vasu Chinna | 917 449 1823 |
| Manju Bhargava | 973 715 8944 | Suresh Makam | 732 887 2064 |
| Usha Akella | 908 315 0844 | Sudhaker Uppala | 732 491 6503 |
| Jayanarayana Kureti | 919 667 8040 | Vasant Tanna | 732 319 8155 |
| Girija Kolluri | 609 799 6303 | | |

SIDDHENDRA

KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

****************************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time